

గ్రూప్-2 పరీక్షల్ని వాయిదా వేయాలని ధర్నా

నవతెలంగాణ- దుబ్బాక: పేపర్ లీకేజీలతో ప్రతిష్ట పాలైన టీఎస్పీఎస్సి నిర్వహిస్తున్న గ్రూప్ 2 పరీక్షల్ని వాయిదా వేయాలని, బహుజన సమాజ్ పార్టీ తెలంగాణ అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌ను వెంటనే విడుదల చేయాలని బహుజన సమాజ్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ అధ్యక్షుడు జింక సంజీవ్ డిమాండ్ చేశారు. ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ అరెస్టును ఖండిస్తూ, గ్రూప్-2 పరీక్షల్ని వాయిదా వేయాలని డిమాండ్ చేస్తూ శనివారం దుబ్బాక పురపాలిక కేంద్రంలోని బస్టాండ్ ఎదుట బి.ఎస్. పి నాయకులు రోడ్డుపై బైఠాయించి ధర్నా చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం ఓట్ల కోసమే పరీక్షల్ని నిర్వహిస్తుందన్నారు. బీసీలకు రూ.లక్ష సాయం,దళిత బంధు వంటి పథకాలతో ప్రజల్ని మభ్యపెడుతుందని విమర్శించారు. పరీక్షలు వాయిదా వేయాలని అలాగే బి.ఎస్.పి రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నియోజకవర్గ ఇన్చార్జి అనాజిపూర్ సంజీవ్,కోశాధికారి పిట్ల శంకర్, దుబ్బాక మండలాధ్యక్షుడు సుద్దాల రాజు, నాయకులు సొక్కం స్వామి, నాల్కం నర్సింలు, మోతె నర్సింలు, కమటం నాగరాజు, మహేష్, కృష్ణ, ఉడుత స్వామి పాల్గొన్నారు.



అంగన్వాడీ భవనాల నిర్మాణమెప్పుడు?

- అద్దె భవనాల్లో పిల్లల అవస్థలు
- ఉమ్మడి జిల్లాలో 3730 సెంటర్లు
- 1600 వరకు అద్దె భవనాల్లోనే
- సొంత భవనాల నిర్మాణంలో జాప్యం

విద్యార్థులకు విద్యతో పాటు గర్భిణులు, బాలంతలకు పౌష్టికాహారం అందించేందుకు నిర్వహిస్తున్న అంగన్వాడీ కేంద్రాలపై నిర్లక్ష్యం కొనసాగుతోంది. అంగన్వాడీ కేంద్రాలకు సొంత భవనాల నిర్మాణంలో తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నారు. ఉమ్మడి జిల్లాలో 1600 సెంటర్ల వరకు అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయి. ఇరుకైన గదుల్లో పిల్లలు అవస్థలు పడుతున్నారు. వాటిల్లో కనీస సదుపాయాలుండవు. సొంత భవనాలు నిర్మించాలని ఐసీడీఎస్ నుంచి ప్రతిపాదనలు వచ్చినా అవి నిర్మాణానికి నోచుకోవడం లేదు. నిధులు మంజూరు చేసి భవనాలు నిర్మించాల్సి ఉన్నా తీరని జాప్యం కొనసాగుతోంది.

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

సంగారెడ్డి జిల్లాలో 1504 అంగన్వాడీ కేంద్రాలున్నాయి. వీటిల్లో 450 అంగన్వాడీ కేంద్రాలకు మాత్రమే సొంత భవనాలున్నాయి. 432 కేంద్రాలు గ్రామ పంచాయతీ భవనాలు, ఇతర ప్రభుత్వ కార్యాలయ భవనాలు, సామూహిక భవనాల్లో నిర్వహిస్తున్నారు. 622 అంగన్వాడీ సెంటర్లు అద్దె భవనాల్లో నిర్వహిస్తున్నారు. మెదక్ జిల్లాలో 1076 అంగన్వాడీ కేంద్రాలున్నాయి. 500 సెంటర్లు అద్దె భవనాల్లోనే కొనసాగుతున్నాయి. మిగతా వాటిల్లో 300 వరకు గ్రామ పంచాయతీ, ఇతర ప్రభుత్వ కార్యాలయాలు, కమ్యూనిటీ హాల్స్‌లో నిర్వహిస్తున్నారు. సిద్దిపేట జిల్లాలో 1150 అంగన్వాడీ కేంద్రాలున్నాయి. వీటిల్లోనూ 600 వరకు అద్దె భవనాల్లో నడుపుతున్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో 7 నెలల పిల్లల నుంచి ఆరు సంవత్సరాల పిల్లల వరకు సంపూర్ణ భోజనం, బాలామృతం, గుడ్లు అందజేస్తున్నారు. బాలింతలు, గర్భిణులకు కూడా వీటిని అందిస్తున్నారు. పౌష్టికాహారం అందించడంతో పాలు ఆరోగ్యపరమైన సేవలు అందుతున్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంలో ఐసీడీఎస్ ద్వారా అంగన్వాడీ కేంద్రాలు నిర్వహిస్తున్నారు. అంగన్వాడీ కేంద్రాలకు సొంత భవనాల్లేకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి.

ఏడాది కిందే మంజూరు

అంగన్వాడీ కేంద్రాలకు సొంత భవనాల్ని నిర్మించాలని ఏడాది క్రితమే నిర్ణయించారు. ఐసీడీఎస్ నుంచి సొంత భవనాలు కావాలని ప్రతిపాదనలు పంపారు. వాటిని పరిశీలించి భవనాల నిర్మాణం కోసం నిధుల్ని మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. ఒక్కో భవన నిర్మాణానికి రూ.12 లక్షల చొప్పున ఉపాధి హామీ పథకం నుంచి నిధులు మంజూరు చేసినట్లు ప్రకటించారు. సంగారెడ్డి జిల్లాలో 75 కొత్త భవనాల్ని నిర్మించాలని జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ నుంచి ప్రతిపాదనలు పంపారు. వాటిని పరిశీలించి కలెక్టర్ ద్వారా నిధులు మంజూరు చేశారు. ఇంత వరకు ఎక్కడ కూడా భవనాల నిర్మాణ పనులు జరగట్లేదు. మెదక్ జిల్లాలోనూ 30 భవనాల వరకు కొత్తవి నిర్మించాలని నిర్ణయించారు. అక్కడ కూడా భవనాల నిర్మాణం విషయంలోల ప్రగతి కనిపించడంలేదు. సిద్దిపేట జిల్లాలోనూ 60 అంగన్వాడీ సెంటర్లకు సొంత భవనాల నిర్మాణం అవసరముందని ప్రతిపాదనలు పంపారు. మూడు జిల్లాల్లోనూ కొత్త భవనాల నిర్మాణం కోసం నిధులు మంజూరయ్యాయి. నిర్మాణ పనులు మాత్రం జరగట్లేదు.

ఇరుకైన అద్దె భవనాల్లో అవస్థలు

ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా 50 శాతానికి పైగా అంగన్వాడీ కేంద్రాలు అద్దె భవనాల్లోనే నడుస్తున్నాయి. మొత్తం అంగన్వాడీ కేంద్రాలకు గాను 25 శాతమే సొంత భవనాలున్నాయి. మరో 25 శాతం వరకు ప్రభుత్వ కార్యాలయాల్లో మగ్గుతున్నాయి. ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా అద్దె భవనాల్లో కొనసాగుతున్న అంగన్వాడీ సెంటర్లలో విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. ఇరుకైన గదుల్లోనే పిల్లలు మగ్గుతున్నారు. అక్కడే కూర్చోవడం, అక్కడే భోజనం చేయడం, అక్కడే ఆడుకోవడంతో పిల్లల్ని కట్టేసినట్లు అవుతుందని పలువురు ఆయాలు పేర్కొంటున్నారు. ప్రభుత్వం చెల్లిస్తున్న అద్దెలు చాలకపోవడంతో అద్దె భవనాల యజమానులు వాటికి ఏ చిన్న మరమ్మతులు కూడా చేయించడంలేదు. ఆట స్థలాలుండట్లేవు. అంగన్వాడీ అద్దె భవనాలకు నగరాల్లో ఆరు వేలు, పట్టణాల్లో రూ.4 వేలు, గ్రామాల్లో వెయ్యి రూపాయల చొప్పున ప్రభుత్వం అద్దెలు చెల్లిస్తుంది. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా అద్దెలు పెరగట్లేదని యజమానులు ఖాళీ చేయాలని డిమాండ్ చేస్తున్నారు. పిల్లలు, గర్భిణులు, బాలింతలకు ప్రతి రోజూ ఇచ్చే ఆహార సరుకులు, పిల్లలు ఆడుకునే వస్తువులు, చదువుకునే పుస్తకాలు, ఇతర వస్తువులన్నీ ఒకే గదిలో ఉండడంతో పిల్లలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

ప్రతిపాదనలు పంపాం

జిల్లాలో కొత్త భవనాల నిర్మాణం అవసరముంది. అందు కోసం ఈ ఏడాదిలో 75 సొంత భవనాలు నిర్మించాలని కోరుతూ ప్రతిపాదనలు పంపాం. వాటిని పరిశీలించి మంజూరు చేశారు. సంబంధిత ఇంజనీరింగ్ విభాగం నుంచి పనులు జరగాల్సి ఉంటుంది. అద్దె భవనాలకు రెగ్యులర్‌గా చెల్లింపులు జరుగుతున్నాయి.

- పద్మావతి, ఐసీడీఎస్ అధికారి, సంగారెడ్డి

సంక్షేమానికి మారుపేరు కేసీఆర్

- 3 శాతమున్న తెలంగాణకు 38 శాతం అవార్డులు
- 3 గంటల కరెంట్ కావాలా...
- మూడు పంటలు కావాలా..?
- కుల వృత్తులకు ఆర్థిక చేయూత
- రాష్ట్ర ఆర్థిక మంత్రి తన్నీరు హరీశ్‌రావు

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

అన్ని వర్గాల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యంగా సంక్షేమానికి మారు పేరుగా కేసీఆర్ పరిపాలన కొనసాగుతోందని రాష్ట్ర ఆర్థిక మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. శనివారం సంగారెడ్డి పట్టణంలో ఆయన పర్యటించారు. స్థానికంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. బీసీ కుల వృత్తి లబ్ధిదారులకు లక్ష రూపాయల ఆర్థిక సాయం చెక్కుల్ని పంపిణీ చేశారు. అదే విధంగా జూనియర్ గ్రామ పంచాయతీ కార్యదర్శులకు క్రమబద్ధీకరణ ఉత్తర్వులను అందజేశారు. ఇటీవల కురిసన వర్షాలకు జరిగిన పంట నష్టానికి పరిహారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభల్లో ఆయన మాట్లాడుతూ కుల వృత్తులను కాపాడుకునేందుకు ప్రభుత్వం వారి సంక్షేమం కోసం పాటుపడుతుందన్నారు. నియోజకవర్గానికి 300 మందికి లక్ష రూపాయల సాయం అందిస్తున్నామన్నారు. బీసీ కోసం 310 బీసీ గురుకులాల్ని ఏర్పాటు చేశామన్నారు. 35 వేల సెలూన్లకు, 60 వేల రకుల లాండ్రీలకు ఉచిత కరెంట్ ఇస్తున్నామని పేర్కొన్నారు. గీత, చేనేల కార్మికుల సంక్షేమానికి కూడా సాయం చేస్తున్నామన్నారు. మూడు పండలు పండించేందుకు ఉచిత కరెంట్, రైతు బంధు ఇస్తున్న బీఆర్ఎస్ కావాలా..? మూడు గంటల కరెంట్ మాత్రమే ఇస్తామంటున్న కాంగ్రెస్ కావాలా..? అనేది రైతులు నిర్ణయించుకోవాలన్నారు. సంగారెడ్డి జిల్లాలో సంగమేశ్వర, బసవేశ్వర ఎత్తిపోతల పథకాల్ని పూర్తి చేసి సాగునీరు అందించే కృషి శరవేగంగా సాగుతుందన్నారు. దేశంలో 3 శాతం ఉన్న తెలంగాణకు 38 శాతం అవార్డులు వస్తున్నాయంటే స్వరాష్ట్రంగా ఏర్పడ్డాక ఎంతో అభివృద్ధిని సాధించామో అర్థం చేసుకోవాలన్నారు. జిల్లాలో రూ.500 కోట్లతో మెడికల్ కళాశాల, రూ.40 కోట్లతో నర్సింగ్ కళాశాల, రూ.24 కోట్లతో క్రిటికల్ కేర్ యూనిట్ మంజురు చేశామన్నారు. 15 మంది జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు క్రమబద్ధీకరించినట్లు పత్రాలను అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్‌పర్సన్ మంజుశ్రీజైపాల్‌రెడ్డి, ఎంపీ బీబీపాటిల్, ఎమ్మెల్యే మాణిక్యరావు, రాష్ట్ర చేనేత అభివృద్ధి సంస్థ చైర్మన్ చింత ప్రభాకర్, డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్, కలెక్టర్ శరత్, ఎస్పీ రమణ పాల్గొన్నారు.







బకాయిలు ఇప్పించే బాధ్యత మాదే

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

జహీరాబాద్ ట్రైడెంట్ చక్కెర పరిశ్రమకు చెరకు సరఫరా చేసిన రైతులకు రావాల్సిన బకాయిలు ఇప్పించే బాధ్యత మాదేనని, రైతులెవ్వరూ అధైర్య పడొద్దంటూ రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు భరోసా ఇచ్చారు. శనివారం సంగారెడ్డి కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ శరత్, ఎస్పీ రమణకుమార్, ఎంపీ బీబీపాటిల్, ఎమ్మెల్యే మాణిక్యరావు, డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్‌తో కలిసి చెరకు రైతుల పెండింగ్ బిల్లుల చెల్లింపుపై సమావేశం నిర్వహించి చర్చించారు. ట్రైడెంట్ కంపెనీ యాజమాన్యం బకాయిలు చెల్లించకుండా ఏవో ఒక కారణాలు చెబుతూ దాటవేయడం సరైందికాదన్నారు. పరిశ్రమ వైఖరి వల్ల ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. చెరకు సరఫరా చేసిన రైతులకు రూ.14.15 కోట్ల బకాయిలు చెల్లించాల్సి ఉందన్నారు. జులై 15 వరకు బకాయిలు చెల్లిస్తామని హామీ ఇచ్చి నెల రోజులు కావస్తున్నా ఇంత వరకు చెల్లించకపోవడంతో పరిశ్రమల తీరు పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పరిశ్రమ యాజమాన్యం ఈ నెల 17 నుంచి 31వ తేదీ వరకు బకాయిల్ని చెల్లిస్తామని హామీ ఇచ్చారు. ఈ నెల చివరి వారంలో కార్మికుల బకాయిల్ని కూడా చెల్లిస్తామని, ఫ్యాక్టరీ మిషనరీ మరమ్మతులు చేసి ఉద్యోగులను విధుల్లోకి తీసుకుంటామని మంత్రికి తెలిపారు. ఈ సీజన్‌లో చెరకు క్రషింగ్ చేయడానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. చెరకు రైతులెవ్వరూ అధైర్య పడొద్దని మంత్రి అన్నారు. ప్రతి రైతుకూ బకాయిలు చెల్లించేలా ప్రభుత్వం బాధ్యత తీసుకుంటుందని హామీ ఇచ్చారు. పరిశ్రమలో ఈ సీజన్‌లో క్రషింగ్ చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్, మాజీ సీడీసీ చైర్మన్ ఉమాకాంత్ పాటిల్, అసిస్టెంట్ కేన్ కమిషనర్ రాజశేఖర్, ఆర్డీఓ వెంకారెడ్డి పాల్గొన్నారు.

రాష్ట్రంలో మూడోసారి బీఆర్ఎస్‌దే విజయం

నవతెలంగాణ జోగిపేట: దేశంలో ఎక్కడాలేని విధంగా రాష్ట్రంలో ప్రజా రంజకమైన సంక్షేమ పాలన సాగుతోందనీ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి మంత్రి హరీష్ రావు అన్నారు. శనివారం సంగుపేట వద్ద గల లక్ష్మీ నరసింహ ఫంక్షన్ హాల్ లో నియోజకవర్గ పరిధిలోని 6 మండలాలకు చెందిన సుమారు 300 మందికి బీసీబంధు చెక్కులను, సింగూరు ప్రాజెక్టులో భూములు కోల్పోయిన బాధితులకు పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ముచ్చటగా మూడోసారి హైట్రిక్ కొట్టేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, కేసీఆరే మూడోసారి సీఎం కాబోతున్నారన్నారు. ఒకవేళ కాంగ్రెస్ అధికారంలోకొస్తే రైతుబంధు, బీసీబందు, ఉచిత కరెంట్ వంటి పథకాలు ప్రజలకు అందవన్నారు. ఇప్పటికైనా మునుపెన్నడూ ఎరుగను విధంగా అందుతున్న సంక్షేమ పథకాలు, 24గంటల కరెంట్ ఇచ్చే టీఆర్ఎస్ కావాలో.. వ్యవసాయానికి 3గంటల కరెంట్ ఇస్తామన్న కాంగ్రెస్ కు ఓటేయ్యాలో ప్రజలే ఆలోచించుకోవాలన్నారు. తెలంగాణలో సంక్షేమంలో ప్రధానం చెప్పుకోవాల్సింది వైద్యరంగంలో పురోగతి అని గుర్తు చేశారు. గతంలో కంటే గణనీయంగా ప్రభుత్వాస్పత్రుల్లో ప్రసవాలు పెరిగాయని గుర్తుచేశారు. అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాకే.. అందోల్ మండలంలో ప్రజలకు ప్రభుత్వ పథకాల ఫలాలు అందుతున్నాయన్నారు. గత పాలకులెవరూ కులవృత్తులను ప్రోత్సహించలేదన్నారు. కేసీఆర్ కులవృత్తులను ప్రోత్సహించి లక్ష చొప్పున ఆర్థకసాయం చేస్తున్నారని గుర్తచేశారు. ఈ లక్ష రూపాయల నిధులను అర్హులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇక ఆందోల్ నియోజకవర్గం పెద్దది కాబట్టి అధికంగా నిధులు మంజూరు చేయాలని మంత్రి హరీష్ రావుకు ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ బీబీ పాటిల్, ఎమ్మెల్సీ ఫారుక్ హుస్సేన్, రాష్ట్ర ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ మఠం బిక్షపతి, సంగారెడ్డి జిల్లా జడ్పీ చైర్పర్సన్ పట్లోళ్ల మంజుశ్రీ జయపాల్ రెడ్డి, జిల్లా కలెక్టర్ శరత్, ఆర్డీవో పాండు, అందోల్, పుల్కల్, ఎంపీపీ బాలయ్య, చైతన్య రెడ్డి, వైస్ ఎంపీపీ మహేశ్వర్ రెడ్డి, జడ్పిటిసిలు రమేష్, మీనాక్షి, అపర్ణ, ఉప తహసిల్దార్ మధుకర్ రెడ్డి, జోగిపేట మున్సిపల్ చైర్మన్ మల్లయ్య, మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు ప్రవీణ్ రెడ్డి, జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యులు లింగాగౌడ్, మండల పార్టీ అధ్యక్షులు లక్ష్మీకాంత్ రెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షులు సారా శ్రీధర్, మాజీ అధ్యక్షులు చాపల వెంకటేశం పాల్గొన్నారు.

ఆస్తికోసం అన్నపై పెట్రోల్ పోసి నిప్పంటించిన తమ్ముడు

- తమ్ముడి వెనుక తల్లి హస్తం ఉందంటున్న మృతుడి భార్య లావణ్య
- కేసును తప్పుదోవ పట్టించే యోచనలో పోలీసులు.. బంధువుల ఆరోపణ

నవతెలంగాణ- కొల్చారం

ఆస్తి విషయంలో అన్నదమ్ములకు గొడవ కావడంలో... అన్నపై తమ్ముడు పెట్రోల్ పోసి నిప్పటించిన ఘటన శనివారం తెల్లవారుజామున కొల్చారం మండలం అప్పాజీపల్లిలో జరిగింది. ఎస్ఐ మహమ్మద్ గౌస్ కథనం ప్రకారం... ఆ గ్రామానికి చెందిన తిమ్మక్కపల్లి లక్ష్మీ, శంకరయ్య దంపతులకు ముగ్గురు కుమారులు ప్రవీణ్, ప్రశాంత్, అశోక్. తండ్రి శంకరయ్య గత 20 ఏళ్ల క్రితం చనిపోయాడు. ప్రశాంత్‌ను చిన్నతనంలోనే గ్రామంలోని చింతల రాములు ఇంటికి ఇల్లరికం పంపారు. అంతేకాకుండా ఇటీవల ప్రభుత్వం వీఆర్ఏలను ప్రభుత్వ ఉద్యోగులుగా నియమిస్తున్న దాంట్లో ప్రశాంత్ భార్యకు సైతం ఉద్యోగవకాశం లభించింది. అయినప్పటికీ ప్రశాంత్ తన అన్న ఆస్తిపై కన్నేశాడు. ఇల్లరికం వెళ్లిన ప్రశాంత్ గత కొన్ని రోజులుగా ఆస్తి విషయంలో తన అన్న ప్రవీణ్, తమ్ముడు అశోక్‌లతో నిత్యం గొడవ పడుతున్నాడు. తనకు ఆస్తిలో వాటా కావాలని తరచూ గొడవలు చేసేవాడు. దీంతో శంకరయ్య భార్య లక్ష్మి ముగ్గురు కుమారులు ఆస్తిలో వాటా పంచుకోవాలని తెలిపింది. వాటా ఇవ్వకపోతే అన్న ప్రవీణ్‌ను చంపుతానని గతంలోనే చెప్పడంతో తల్లి మాటలు విన్న ప్రశాంత్ అందరూ నిద్రిస్తున్న క్రమంలో ప్రవీణ్‌పై పెట్రోల్ పోసి తగలబెట్టాడు. దీంతో ప్రవీణ్‌కు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే గ్రామస్తులు ప్రవీణ్‌ను మెదక్ జిల్లా ఆసుపత్రికి తరలించారు. అప్పటికే పరిస్థితి విషమంగా ఉండటంతో హైదరాబాద్ గాంధీ ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న మెదక్ రూరల్ సీఐ రాజశేఖర్ రెడ్డి, ఎస్ఐ మహమ్మద్ గౌస్ ఘటనా స్థలానికి చేరుకొని క్లూస్ టీం ద్వారా ఆధారాలను సేకరించారు. అంతకుముందే నిందితుడు కొల్చారం పోలీస్ స్టేషన్‌లో పోలీసుల ముందు లొంగిపోయాడు. నిందితుడిని రిమాండ్ చేయకుండా కేసును ఆలస్యం చేయడం వెనుక మతులబు ఏంటని పలువురు అనుమానిస్తున్నారు. నిందితుడితో పాటు అతనికి సహకరించిన తల్లి లక్ష్మీని తక్షణమే అరెస్ట్ చేసి న్యాయం చేయాలని క్షతగాత్రుని భార్య లావణ్య కోరారు. ఆమె ఫిర్యాదు మేరకు కొల్చారం ఎస్ఐ మహమ్మద్ గౌస్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



ఏజెడ్ పౌండేషన్ ఆధ్వర్యంలో కబడ్డీ పోటీలు

నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

గ్రామీణ యువతలో ప్రతిభను, స్ఫూర్తిని పెంపొందించేందుకు కబడ్డీ ఎంతగానో దోహదపడుతుందని ఎమ్మెల్సీ యాదవరెడ్డి,ఎఫ్డిసి చైర్మెన్ వంటేరు ప్రతాప్ రెడ్డి అన్నారు. శనివారం గజ్వేల్‌లోని హౌసింగ్ బోర్డ్ గ్రౌండ్‌లో ఏ జెడ్ పౌండేషన్ ఆధ్వర్యంలో కబడ్డీ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ఎమ్మెల్సీ యాదవ రెడ్డి,ఎఫ్డిసి చైర్మెన్ వంటేరు ప్రతాప్ రెడ్డి,మార్కెట్ కమిటీ అధ్యక్షుడు మాదాసు శ్రీనివాస్, ఏసీపీ రమేష్ లు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సైతం క్రీడల కోసం రూ. కోట్లను కేటాయించిందని తెలిపారు.యువత చెడు వ్యసనాలు పోయి డబ్బు, ఒత్తిళ్లకు గురికాకుండా క్రీడలు దోహదం చేస్తాయన్నారు.ఇంత చక్కటి కబడ్డీ పోటీలను ఏర్పాటుచేసి యువతకు ఆదర్శంగా నిలిచిన బిఆర్ఎస్ యువజన విభాగం నేత, యువకుడు జుబేరుని ప్రముఖులు ప్రంశంసించారు. జుబేరు సామాజిక సేవలో ముందుండి తన వంతు బాధ్యతగా పోటీలను నిర్వహించడం సంతోషకరమన్నారు.యువతరానికి జుబేర్ వంటి యువ నాయకులు ఎంతో అవసరమన్నారు.మూడు పదుల వయసులో పేదలను,యువతలో మార్పును కోరుకోవడం ఎంతో గొప్ప విషయమన్నారు.ఏ జడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వందల మందికి సహాయం చేసిన చరిత్ర ఉందన్నారు. పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులను ప్రధానం చేయడం జరుగుతుందన్నారు. ఈ క్రీడలు రెండు రోజులు నిర్వహించి ఆదివారంతో ముగుస్తున్నాయని పేర్కొన్నారు. అంతేకాకుండా ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన క్రీడకారులను ప్రోకబడ్డీ వంటి వేదికలపై ఆడేందుకు అవకాశాన్ని కల్పిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మున్సిపల్ వైస్ చైర్మన్ జక్కియోద్దీన్, బి ఆర్ ఎస్ నాయకులు బెండ మధు, ఎన్. సి సంతోష్, మతిన్, కన్న యాదవ్, నవాజ్ మీరా, తదితరులు పాల్గొన్నారు



నిరుపయోగంగా క్రీడా ప్రాంగణం

నవతెలంగాణ మునిపల్లి

యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందింపజేసి గ్రామీణ ప్రాంతాల్లో క్రీడాకారులను తయారు చేయడం కోసం ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణాలు నిరుపయోగం మారుతున్నాయి. గ్రామపంచాయతీ పాలకవర్గం వాటి నిర్వహణను మరిచిపోవడంతో ఉపయోగంలోకి రావడం లేదు. ఉపాధి హామీ పథకం కింద ప్రతి గ్రామంలో రూ.2.50 లక్షలు వెచ్చించి క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేశారు. చాలా గ్రామాల్లో అవి నిరుపయోగంగా మారాయి. మునిపల్లి మండలంలోని తాటిపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణం గుంతలతో నిండిపోయింది. క్రీడా ప్రాంగణం పక్కన మట్టిని జేసీబీలతో తవ్వి తరలిస్తున్నా పట్టించుకునేవారే కరువయ్యారు. దీంతో రాబోయే రోజుల్లో క్రీడా ప్రాంగణం నిరుపయోగమయ్యే ప్రమాదం పొంచి ఉంది. కనీసం ఇందులోనికి వెళ్లడానికి దారి లేకుండా గుంతలు తవ్వినా పట్టించుకునే వారు కరువయ్యారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. ఈ విషయమై గ్రామ సెక్రటరీ సరితకు వివరణ కోరగా ఆ స్థలం క్రీడా ప్రాంగణానికి సరైంది కాదన్నారు. అక్కడ గుంతలు ముందుగానే ఉన్నాయన్నారు. వాటిని పుడ్చలేదన్నారు. ఊరికి రెండు కిలోమీటర్ల దూరంలో క్రీడా ప్రాంగణం ఉందన్నారు. జేసీబీల సహాయంతో మట్టిని తరలిస్తున్న విషయంపై గతంలో ఇష్యూ అయ్యిందన్నారు.



వివాహిత ఆత్మహత్య

నవతెలంగాణ చిలిపిచేడ్

వివాహిత ఆత్మహత్య చేసుకున్న సంఘటన చిలపిచేడ్ మండల పరిధిలోని గుజిరి తాండ గ్రామపంచాయతీ సిత్య తండాలో చోటు చేసుకుంది. ఏఎస్ఐ మిస్బావోద్దీన్ వివరాల ప్రకారం.. రామావత్ సురేష్ కు ఇద్దరు భార్యలు, మొదటి భర్య రమావత్ శాంతికి కూతురు జ్యోతి కొడుకు మున్నా లు ఉన్నారు.కూతురు జ్యోతి (20) సంవత్సరం క్రితం జ్యోతి గుజిరి తాండకు చెందిన మూడవత్ మహేష్ ను ప్రేమించి పెళ్లి చేసుకుంది. కొన్ని రోజులు హైదరాబాదులో ఉండి అప్పుడప్పుడు ఊరికి వస్తుండేవారు. గత నెల రోజుల నుండి భార్యాభర్తలు ఇద్దరు తండాలోనే ఉంటున్నారు. శుక్రవారం నాడు కడుపునొప్పి వస్తుందంటే సిరిపురం హాస్పిటల్ కి తీసుకువెళ్లి అక్కడ చూయించుకొని ఇంటికి వచ్చారు. శనివారం మహేష్ మామ సురేష్ కు ఫోన్ చేసి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుందని చెప్పగా కుటుంబ సభ్యులు వెళ్లి చూడగా చనిపోయిన జ్యోతిని మంచంపై వెళ్లెంకల పడపెట్టినారు. సంఘటన స్థలానికి నర్సాపూర్ సిఐ షేక్ లాల్ మదర్, కౌడిపల్లి ఎస్సై శివప్రసాద్ రెడ్డి, చిలప్ చెడ్ పోలీస్ సిబ్బంది చేరుకొని పోస్టుమార్టం నిమిత్తం జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతురాలు తండ్రి సురేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ మిస్బావోద్దీన్ తెలిపారు.



అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు విరాళం

నవతెలంగాణ వర్గల్

మండలంలోని శేర్‌పల్లి గ్రామంలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు భూమిగారి వినయ్‌గౌడ్ రూ.49 వేల విరాళం అందజేశారు. ఈ సందర్భంగా వినయ్ గౌడ్ మాట్లాడుతూ అంబేద్కర్ విగ్రహం ప్రతి గ్రామంలో ఉండాలన్నారు. కార్యక్రమంలో దళితసంఘ నాయకులు, గోలనుకొండ నర్సింలు, శివ, నాగరాజు, రమేష్, తదితరులు పాల్గొన్నారు.



విద్యా వాణికి వెండి వీణ

నవ తెలంగాణ - సిద్దిపేట

సిద్దిపేట శ్రీ సంతోషిమాత దేవాలయంలోని శ్రీ సరస్వతీ అమ్మవారికి శుక్రవారం నూతన వెండి వీణను అలంకరించినట్లు ఆలయ ఛైర్మెన్ మాంకాల నవీన్ కుమార్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ శ్రీ సంతోషిమాత మాతృ మండలి వారి అధ్వర్యంలో భక్తుల వద్ద సేకరించిన వెండి తో దాదాపు 3 కేజీల వెండి వీణను శ్రీ సరస్వతీ అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకము, కుంకుంపూజ, పుష్పార్చన పూజ కార్యక్రమాలు నిర్వహించి, శ్రీ సంతోషిమాత మాతృ మండలి వారు వెండి వీణను ఆలయ పాలకమండలి, పాలనాధికారికి అందజేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ లు కాచం కాశీనాథ్, కార్య నిర్వహణ అధికారి విశ్వనాథ్ శర్మ, ధర్మకర్తలు గాదగోని సత్యం గౌడ్, కాముని ప్రభాకర్, చకిలం అమర్, గరిపల్లి సువర్ణ, కొమరవెల్లి కళ్యాణి, ఆలయ సిబ్బంది శంకర్, వాసు, సహా అర్చకులు సాయి, విజయ్ ఇతర మాజీ దర్మకర్తలు మాధురి, రాము వార్డ్ కౌన్సిలర్ దీప్తి నాగరాజు, భక్తులు, శ్రీ సంతోషిమాత మాతృ మండలి పాల్గొన్నారు.



రిషి హైస్కూల్‌లో లీడ్ కాన్ఫరెన్స్

నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి పట్టణంలోని రిషి హైస్కూల్‌లో శనివారం లీడ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. లీడ్ కాన్ఫరెన్స్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన ఎం.అనిరుధ్ రెడ్డి, ప్రిన్సిపాల్ కరస్పాండెంట్ లక్ష్మీ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగివున్న నైపుణ్యాన్ని వెలికి తీయడానికి లీడ్ కాన్ఫరెన్స్ నిర్వహించినట్లు తెలిపారు. ప్రతిరోజు మనిషి యొక్క జీవనశైలి ఎలా ఉండాలి ఏ రకమైన ఆహార అలవాట్లు ఉండాలి అని తెలిపే విద్యార్థులు తయారు చేసుకుని వచ్చిన చార్టలతో ప్రదర్శించారు. విద్యార్థులకు ఆలోచింప చేసే విధంగా వాళ్ల ప్రదర్శన ఉందన్నారు. విద్యతోపాటు సామాజిక స్పృహ, విద్యార్థులు కలిగి ఉండేలా విద్యార్థులను తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. లీడ్ కాన్ఫరెన్స్కు విజయవంతానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికితీయడానికి మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు



కుక్కల దాడిలో ఆరు గొర్రెలు మృతి

నవతెలంగాణ-నంగునూరు

కుక్కల దాడిలో ఆరు గొర్రెలు మృతి చెందిన సంఘటన సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం తిమ్మాయిపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామస్తుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి గ్రామానికి చెందిన గొర్రెల కాపరి మల్యాల బాలరాజు గొర్రెల పాకపై అర్ధరాత్రి రెండు గంటల సమయంలో అడవి కుక్కలు దాడి చేశాయి. ఈ దాడిలో ఆరు గొర్రెలు చనిపోగా, ఇంకో ఆరు గొర్రెలకు తీవ్ర గాయాలయ్యాయి.దాదాపు లక్ష వరకు నష్టం వాటిల్లిందని తెలిపారు.జరిగిన సంఘటనపై నంగునూరు తహశీల్దార్ కు తెలియజేశారు. సంఘటన స్థలానికి పశు వైద్యాధికారి డాక్టర్ పుట్ట రాంరెడ్డి, అటవీశాఖ అధికారి రవి కిరణ్, పీవీసీ అసిస్టెంట్ డాక్టర్ సయ్యద్ పాషా, గ్రామ సర్పంచ్ ఏల లతా క్రిష్ణ, మాజీ సర్పంచ్ మల్యాల నర్సింలు, మాజీ ఎంపీటీసీ కలకుంట్ల నర్సింలు, గొర్ల కాపరి సంఘం అధ్యక్షులు చట్టబోయిన లింగం, సెక్రెటరీ మల్యాల ఐలయ్య, గొర్ల కాపరులు బాధితున్ని ఓదార్చారు.మల్యాల బాలరాజుకి ప్రభుత్వం ద్వారా ఆర్థిక సాయం చేయాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు.



వ్యక్తి అదృశ్యం



నవతెలంగాణ దుబ్బాక రూరల్

బతుకు దెరువు కోసం పని వెళ్తున్నానని వెళ్లిన వ్యక్తి అదృశ్యమైన సంఘట దుబ్బాక పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం చోటు చేసుకుంది. దుబ్బాక ఎస్ఐ వి. గంగరాజు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని పెద్ద గుండవెల్లి గ్రామానికి చెందిన ఆటగారి యాదగిరి (35) కూలీ పనులు చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఈ నెల 11న భార్య భాగ్యమ్మ పిల్లలతో కలిసి రాత్రి 10 గంటలకు భోజనం చేసి పడుకున్నాడు. తిరిగి 11.30 గంటలకు ఇంట్లో ఫోన్ కు ఫోన్ చేసి బతుకు దెరువు కోసం వెళ్తున్నాని చెప్పి కట్ చేశాడు. ఆతర్వాత సిద్దిపేటలో ఉన్నానని ఫోన్ చేసి కట్ చేశాడు. దీంతో తిరిగి కుటుంబీకులు ఫోన్ చేయడంతో స్విచ్చాఫ్ వచ్చిందన్నారు. కంగారు పడిన భాగ్యమ్మ, వారీ కుటుంబ సభ్యులు చుట్టు ప్రక్కల వెతికినా, బంధువులకు సమాచారం అందించిన అతడి ఆచూకీ లభించలేదు.యాదగిరి భార్య బాగ్యమ్మ ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేశామన్నారు. తన భర్త ఇంట్లో నుండి వెళ్లేటప్పుడు ఎరుపు రంగు షర్ట్, నలుపు రంగుపౌంట్ ధరించగా.... కోల ముఖం చామనిచాయ రంగు కలిగి ఉండి 5 అడుగుల ఎత్తును కలిగి ఉన్నాడని ఫిర్యాదు లో పేర్కొంది.

గ్రూప్-2 పరీక్ష వాయిదా వేయాలని గజ్వేల్‌లో దీక్ష

నవ తెలంగాణ -గజ్వేల్

గ్రూప్-2 పరీక్షను వాయిదా వేయాలని కోరుతూ బహుజన్ సమాజ్ పార్టీ గజ్వేల్ నియోజకవర్గం అధ్యక్షులు గూడూరి కరుణాకర్ ఆధ్వర్యంలో పట్టణంలోని అంబేద్కర్ భవన్ దగ్గర తెలంగాణ నిరుద్యోగుల పక్షాన బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ప్రవీణ్ కుమార్‌కు మద్దతుగా సత్యాగ్రహ దీక్ష చేపట్టారు. జిల్లా ఉపాధ్యక్షులు కాటికెలా ఓంప్రకాష్, నియోజకవర్గ ఇంచార్జి కొండనొల్ల నరేష్, ,మరో నియోజకవర్గ కొత్తోజ్ వినోద్, అసెంబ్లీ ఉపాధ్యక్షులు గుర్రం ఎల్లం ,ప్రధాన కార్యదర్శి కనుగుల రమణ ,కోశాధికారి మొండి కరుణాకర్ మెంబెర్ల ఆశని కనకప్రసాద్, గజ్వేల్ పట్టణ అధ్యక్షులు స్వామి ,కుకునూరుపల్లి మండల్ అధ్యక్షులు కరుణాకర్ , నాయకులు నాగరాజ్ ,బాను ,రవీందర్ వంశీ పాల్గొన్నారు.



మృతురాలి కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-మర్కుక్

మండలంలోని చేబర్తి గ్రామానికి చెందిన రామింద్ల లక్ష్మి(65) గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం రాత్రి మృతి చెందింది. శనివారం జెడ్పిటిసి యెంబరి మంగమ్మ రామచంద్రం యాదవ్, వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డి , గ్రామ సర్పంచ్ అశోక్ ,వంటిమామిడి మార్కెట్ కమిటీ డైరెక్టర్ బబ్బురు రాందాస్ గౌడ్, మర్కుక్ సర్పంచ్ భాస్కర్,గణేష్ పల్లి సర్పంచ్ మెతుకు మంజుల శ్రీరాములులు మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ. 23 వేల ఆర్థిక సాయం అందజేశారు. మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన వారిలో గ్రామ రైతు బంధు సమితి అధ్యక్షులు జాలని బాల్ నర్సయ్య,బీఆర్ఎస్ ర్యాకం స్వామి, వెంకటేష్, రాములు,రాంబాబు,తదితరులున్నారు



నేటి నుంచి బందారం దర్గా ఉర్సు

నవ తెలంగాణ - సిద్దిపేట

ఈ నెల 13 నుంచి బందారం దర్గా ఉర్స్ ఉత్సవాలు (హజరత్ సయ్యద్ కరిముల్లా షా ఖాద్రి దర్గా) నిర్వహిస్తున్నట్లు దర్గా కమిటీ నిర్వాహకులు మొహమ్మద్ ఖలీల్ ఉల్లా మహమ్మద్ ఆదిల్, మొహమ్మద్ జబి ఉల్లా మహమ్మద్ అమాన్ ఉల్లాలు తెలిపారు. సిద్దిపేటలో వారు మాట్లాడుతూ 13న గంధం, దువా, కవ్వాలి, 14న దీపాలు ఉంటాయని, ఉర్స్ కి ముఖ్య అతిథిగా హజరత్ డాక్టర్ సుల్తాన్ మోయుద్దిన్ మృతుజా పాషా ఖాద్రి పాల్గొంటారని తెలిపారు.

నారాయణను సన్మానించిన గొల్ల కురుమ యాదవ సంఘం నాయకులు



నవతెలంగాణ-జహీరాబాద్
ఇటీవలే జహీరాబాద్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులుగా నియమితులైన తట్టు నారాయణను జహీరాబాద్ నియోజకవర్గ గొల్ల కురుమ యాదవ సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. శనివారం జరిగిన కార్యక్రమంలో సంఘం రాష్ట్ర నాయకులు గొల్ల భాస్కర్, గొల్ల కురుమ యాదవ సంఘం తాలూకా యువత అధ్యక్షులు రాజా రమేష్ ప్రధాన కార్యదర్శి డా.పెద్దగొల్ల నారాయణ న్యాల్కల్ మండల్ మల్గి సర్పంచ్ మారుతి ఎంపీటీసీ శ్రీపతి మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ డప్పుర్ శివరాజ్ ,కుప్పానగర్ లక్ష్మణ్,విశ్వనాథ్ యాదవ్, గడి పాండు, పులెందర్, మల్లు, ఖాన పూర్ రాజు,దిలీప్, మారుతి,నాగరాజు, శ్రీనివాస్, తుల్జా రామ్, వేణు, పొటిపల్లి పాండు, పవన్, బీర్ గొండ ,శంకర్ పాల్గొన్నారు.

జోగుపేటలో లింగాయత్ భవన్ మంజూరు కోసం మంత్రికి వినతి



నవతెలంగాణ-జోగిపేట
జోగిపేటలో వీర శైవ లింగాయత్ భవనం మంజూరు చేయాలని కోరుతూ ఆర్థిక ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావుకు శనివారం సంగారెడ్డి జిల్లా వీరశైవ లింగాయత్ సమాజం అధ్యక్షులు ప్రసాది మధు శేఖర్ ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు. జోగిపేటలో కార్యక్రమానికి హాజరైన మంత్రిని వారు కలిశారు. మంత్రి సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో జోగిపేట అధ్యక్షులు అంబిలిగే రమేష్ అప్ప, సులుగంటి సత్యవ్రత్, పట్లోళ్ల రవి, పట్లోళ్ల అరుణ అశోక్, మహిళ ప్రధాన కార్యదర్శి గొర్రెగట్టు శారద, సమాజ పెద్దలు పాల్గొన్నారు.

ఆకుకూరల్లోనే ఆరోగ్యం













- ప్రిన్సిపాల్, సైంటిస్ట్ డాక్టర్ అనిత కుమారి

నవతెలంగాణ-జహీరాబాద్
ఆకుకూరల్లోనే ఆరోగ్యం దాగి ఉందని ప్రిన్సిపాల్ సైంటిస్టు అండ్ హెడ్, వెజిటబుల్రేసర్చ్ సెంటర్ డాక్టర్ అనిత కుమారి అన్నారు. శనివారం డీడీఎస్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆకుకూరల పండగ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రైతుకు ఆకుకూరలపై, చెట్లపై శాస్త్రవేత్త అంతా లోతైన తెలివి ఉందన్నారు. ఝరాసంఘం మండలం మాచునూర్ గ్రామంలోని పచ్చసాలేలో ఘనంగా ఆకుకూరల పండగను నిర్వహించారు. ఈ ఉత్సవంలో 150 మందికి పైగా రైతులు, శాస్త్రవేత్తలు, ఆరోగ్య నిపుణులు, పట్టణ వాసులు పాల్గొన్నారు. ఈ ఏడాది పండుగలో తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ , కర్ణాటక నుండి వేర్వేరు జిల్లాల నుండి సందర్శకులు తరలివచ్చారు. జహీరాబాద్ మండలంలోని సందర్శకులు అర్జున్ నాయక్ తండా, ఝరాసంగం మండలంలోని పోటీపల్లి గ్రామాలలోజీవవైవిధ్య చేన్లను సందర్శించారు. అక్కడి సంఘం మహిళా రైతులతో మాట్లాడి వివిధ రకాల ఆకు కూరలు, వాటి ఉపయోగాలు, అవి వండుకునే విధానం వంటి మొదలైన విషయాలపై అవగాహన పెంచుకున్నారు. డీడీయస్ రైతులు తమ చేన్లలో 15 రకాల పంటలు, 25కు పైగా ఆకుకూరల గురించి వివరించారు. 'ఆకుకూరలు మేము చిన్నప్పుడు ఉర్లలోని వాళ్ళం తినేవాళ్ళం కానీ ఇప్పుడు చాలా వరకు మర్చిపోయి రెండు మూడు రకాలే పెంచుతున్నారు. ఇలా చేనులోనే చూడటం రైతుల నుండే వినటం చాలా మంచి అనుభవం' అని సందర్శకులు అన్నారు. అనంతరం మాచునూర్ గ్రామంలో పచ్చసాలే ప్రాంగణంలో డిడియస్ ఏర్పాటు చేసిన ఆకు కూరల ఎక్జిబిషన్‌ను చూశారు. 40 రకాలకు పైగా ఆకుకూరలు వాటి ఉపయోగాలు అందులో ఉన్న పోషక విలువల గురించి వివరించటం జరిగింది. 20 రకాల ఆకుకూరలతో చేసిన పంటల భోజన కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కాన్ఫరెన్స్ కాల్ ద్వారా పాల్గొన్న డా. సలోమి యేసుదాస్, పోషకాహార నిపుణులు, డిడియస్ వారు ఆరోగ్యం కార్యకర్తలు సహాయంతో 20 ఏండ్ల ముందు ఈ సాగు చేయని ఆకుకూరలపై వివరించారు. గ్రామీణ దళిత, ఆదివాసీ మహిళల జ్ఞానం ముందుకు తీసుకురావాలనే ఆశయంతో ఈ పండగలు డీడీఎస్ నిర్వహిస్తోంది. ఆకుకూరలతో చాలా అరుదైన పోషకాలు సహజంగా సులభంగా లభిస్తాయి. వీటి పై అవగాహన ఇంకా పెంచితే మనం చాలా పోషకాహర అవసరాలు మన చుట్టూ ఉన్నమొక్కలు, ఆకులతో తీర్చవచ్చు. శ్రీమతి చంద్రమ్మ, సీనియర్ జీవవైవిధ్య రైతు మాట్లాడుతూ 'ఇప్పుడు ఊర్లలో కూడా ఈ ఆకుకూరలపై అవగాహన తగ్గిపోయి వీటిని కలుపు మొక్కలు అనుకుని చేనులలో మందు కొట్టడం వలన ఇవి అంతరించిపోతునాయి. ఇట్లాంటి పండగలు ఇంకా ఎక్కువ చేసి ఊర్లలోని పట్టణాలలోని అందరికీ ఇవి తెలియాలి' అన్నారు. ఆరోగ్యం కార్యకర్త పారమ్మ మాట్లాడుతూ 'మేము ఈ ఆకుకూరల గూర్చి మా పెద్దల నుండి నేర్చుకున్నాం. మేము కూడా మా కోడళ్లకు నేర్పిస్తున్నాము. మాకు చదవటం రాయటం రాదు, కానీ ఇలా పంచుకోవటం వల్ల, కూరల తినటం వలన, ఈ జ్ఞానం ముందుకు తీసకువెళ్లాలి అని ఆశిస్తున్నాం' అన్నారు. డీడీఎస్ డైరెక్టర్. రుక్మిణి రావు మాట్లాడుతూ 'నేడు మన దేశం లో ఆడవాళ్ళలో రక్తహీనత అత్యధికంగా ఉన్నది. ఇదే కాక ఇంకా ఎన్నో పోషకాహార లోపాలు చాలా ఎక్కువగా ఉన్నాయి. పేదవాళ్ళకి కూరగాయలు, మంచి తిండి దొరకటం చాలా కష్టం అయిపోతుంది. ఇలాంటి పరిస్థితుల్లో చుట్టూ ఉన్న చెట్లు మొక్కల విలువ చెప్పే ఈ పాత తెలివిని మనం కాపాడటం, చాటి చెప్పటం చాలా ముఖ్యం' అన్నారు. సీపీడీవో మాట్లాడుతూ 'నేడు ఈ మహిళలు ఈ ఆకుకూరల గూర్చి ఇంత వివరంగా మాట్లాడటం చూస్తుంటే చాలా ఆనందంగా అనిపిస్తుంది. మీ జ్ఞానాన్ని మేము వేరే అంగన్ వాడీల్లోనూ నేర్పించాలి అని కోరుతున్నాం' అని అన్నారు. కార్యక్రమంలో డిడిఎస్ సంఘం సభ్యులు మాణిక్యం, నరసమ్మ, మయూరి, ఏసు, చిన్న నరసమ్మ పాల్గొన్నారు.

ఆకట్టుకున్న ఆకు కూరల పండుగ

నవతెలంగాణ - ఝరాసంగం
మండల పరిధిలోని మాచూనూర్ గ్రామ శివారులోని డిడిఎస్ (దక్కన్ డెవలప్మెంట్ సొసైటీ) ఆధ్వర్యంలో శనివారం 40 రకాల ఆకు కూరలతో ఏర్పాటు చేసిన ఎక్సిబిషన్ సందర్శకులకు ఎంతగానో ఆకట్టుకుంది. మండలంలోని పలు గ్రామాల్లో మహిళా రైతు ల పొలాల్లో పండిస్తున్న ఆకు కూరలను పరిశీలించారు. ప్రతి సంవత్సరం ఈ పండుగను నిర్వహిస్తారు. ఆకు కూరల వల్ల కలిగే ఉపయోగాలుపై డిడిఎస్ మహిళా సంఘాల సభ్యులు సందర్శకులకు అవగాహన కల్పించారు. పలు రకాల ఆకు కూరల వంటకాలు చేసి సందర్శకులకు చూయించారు. 20 సంవత్సరాల నుంచి ఆకు కూరల పై ప్రయోగాలు చేస్తున్నామన్నారు. ఆకు కూరల్లో ఎన్నో పోషకాలు కలిగి ఉన్నాయన్నారు. ప్రస్తుతం రెండు, మూడు రకాల ఆకు కూరలను మాత్రమే వాడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘస్తులు, వివిధ ప్రాంతాల సందర్శకులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి చేతుల మీదుగా బీసీ బంధు చెక్కుల పంపిణీ



నవతెలంగాణ-ఐడిఏ బొల్లారం
బొల్లారం మున్సిపాలిటీకి చెందిన ఐదు మంది లబ్ధిదారులకు తెలంగాణ ప్రభుత్వం ద్వారా మంజూరైన రూ.లక్ష ఆర్థిక సాయాన్ని గ్రాంటు రూపంలో ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి అందజేశారు. శనివారం పటాన్చెరువు పట్టణంలోని జి.ఎం.ఆర్ కన్వెన్షన్ సెంటర్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి చేతుల మీదుగా మంజుల, యాదయ్య సంపత్, నరసింహారావు, అనితలకు బీసీబంధు చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమమే తెలంగాణ ప్రభుత్వ అభిమతమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శరత్ కుమార్, సత్యనారాయణ (ఎమ్మెల్సీ), జిల్లా పరిషత్ ఉపాధ్యక్షులు ప్రభాకర్, మున్సిపల్ కమీషనర్ సంగారెడ్డి, బి.ఆర్.టి యు రాష్ట్ర కార్మిక నాయకులు వి.వరప్రసాద్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు గోపాలమ్మ, చంద్రయ్య, మున్సిపల్ నాయకులు చక్రపాణి, వెంకటయ్య , పార్టీ మున్సిపల్ యువత నాయకులు ప్రవీణ్ రెడ్డి, కార్యకర్తలు, లబ్ధిదారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

డివైడర్ రోడ్డు నిర్మాణంతో మారునున్న హత్నూర దశ



నవతెలంగాణ-హత్నూర
మండల కేంద్రమైన హత్నూరలో డివైడర్ రోడ్డు నిర్మాణం కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ రూ.8 కోట్లు మంజూరు చేయడం జరిగిందని ఎమ్మెల్యే మదన్ రెడ్డి తెలిపారు. శనివారం ఎమ్మెల్యే మదన్ రెడ్డి ప్రభుత్వం మంజూరు చేసిన ఆర్డర్ కాపీని సర్పంచ్ వీరస్వామి గౌడుకు అందజేశారు. ఎమ్మెల్యే మదన్ రెడ్డిని శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ హత్నూర గ్రామానికి ఇప్పటికే నాలుగున్నర కోట్ల రూపాయలు మంజూరు చేసి అభివృద్ధి చేశామన్నారు. రోడ్డు డివైడర్ నిర్మాణంతో హత్నూర దశ మారనుంద న్నారు. హత్నూర పెట్రోల్ బంక్ నుండి ఐటిఐ కాలనీ వరకు ఈ రోడ్డు నిర్మాణం త్వరలోనే పనులు ప్రారంభిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందన్నారు. 8 కోట్ల రూపాయలు మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ కుఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు .ఎమ్మెల్యే మదన్ రెడ్డి సహకారంతోనే హత్నూర గ్రామ అభివృద్ధి జరిగిందని సర్పంచ్ వీరస్వామి తెలిపారు. 8 కోట్ల రూపాయలు మంజూరు చేయించిన ఎమ్మెల్యే మదన రెడ్డికి హరీష్ రావు, ముఖ్యమంత్రి కేసీఆర్ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు అశోక్ గౌడ్, నాయకులు ఆకుల కిష్టయ్య, ఆసిఫ్, పెంటేష్ ,వెంకటేశం గౌడ్, ధనుంజయ, అశోక్ తదితరులున్నారు.

రోటరీ క్లబ్ ఆఫ్ మంజీరా ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్ష



నవతెలంగాణ-సంగారెడ్డి
రోటరీ క్లబ్ ఆఫ్ మంజీరా ఆధ్వర్యంలో శనివారం తార డిగ్రీ కాలేజ్ ఆవరణలో ఉచిత కంటి పరీక్ష శిబిరం ప్రారంభించారు. డాక్టర్ కుమారి, జన్ను స్మిత శ్రీ అమృత ఆప్టికల్, ఐ క్లినిక్ వారి సహకారంతో తార కాలేజ్ వాకర్స్ కి కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ ఎం. నాగిరెడ్డి, సెక్రటరీ ఏ. కిషన్ రోటరీ మిత్రులు పూసల లింగ గౌడ్, అంజయ్య సిద్ధయ్య, నాగరాజు, తార వాకర్స్ పాల్గొన్నారు

ఈరమణెమ్మ అంత్యక్రియల్లో సంజీవరెడ్డి



నవతెలంగాణ-నారాయణఖేడ్
ఖేడ్ మండలం అనంతసాగర్ గ్రామనికి చెందిన సీనియర్ నాయకులు సాయిరెడ్డి తల్లి ఈరమణెమ్మ మరణించారు. ఆమె అంత్యక్రియల్లో టీపీసీసీ ఉపాధ్యక్షులు డా.పట్లోల్ల సంజీవ రెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోల్ల చంద్ర శేకర్‌రెడ్డి, పట్లోల్ల సుధాకర్ రెడ్డి పాల్గొని నివాళులర్పించారు. కార్యక్రమంలో మాణిక్యం, పండరి రెడ్డి మాజీ ఎంపీటీసీలు, నర్సింహారెడ్డి మాజీ సర్పంచ్. సంగారెడ్డి పి ఎ సి ఎస్ మాజీ చేర్మెన్.,ప్రభాకర్ రెడ్డి సర్పంచ్ , ఆరిఫ్.మోహన్ రెడ్డి. నాగిరెడ్డి. శివారెడ్డి. జైపాల్ రెడ్డి. మధుసూదన్ రెడ్డి ,మరియు తదితర గ్రామ నాయకులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-ఝరాసంగం
మండల పరిధిలోని కుప్పానగర్ గ్రామంలో ప్రమాదవశాత్తు గత 10 రోజుల క్రితం విద్యుత్ షాక్ కు గురై మృతి చెందిన మర్పల్లి నాగన్న కుటుంబ సభ్యులకు శనివారం జహీరాబాద్ ముదిరాజ్ సంఘం నాయకులు రూ.21 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ ఆర్థికంగా చితికిపోయిన కుటుంబాన్ని ప్రభుత్వం వెంటనే స్పందించి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు ఎస్ టి ఓ నారాయణ, సంగప్ప, మాజీ సర్పంచ్ శంకర్, పట్లోళ్ల గోపాల్, దత్తాత్రి, సంగమేశ్వర్, పాండు, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

బీసీ బంధు చెక్కును అందుకున్న పుల్కల్ ఎంపీటీసీ

నవతెలంగాణ-పుల్కల్
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన దళిత బంధు గిరిజన బంధు బీసీ బందు పథకాలలో భాగంగా శనివారం రాష్ట్ర ఆర్థిక మంత్రి తన్నీరు హరీష్ రావు చేతుల మీదుగా అందోల్ గ్రామంలోని ఓ కళ్యాణ మండపంలో జరిగిన కార్యక్రమంలో ఆర్థిక మంత్రి హరీష్‌రావు, జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్, అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ చేతుల మీదుగా పుల్కల్ ఎంపీటీసీ ఏ.శ్రీనివాస్‌చారి బీసీ బంధు పథకం కింద రూ.లక్ష చెక్కును అందుకున్నారు. ఈ సందర్భంగా ఎంపిటిసి శ్రీనివాస్ చారి మాట్లాడుతూ పేదల పక్షపాతి బిఆర్ఎస్ ప్రభుత్వం నిరుపేదల కోసం ఎంతగానో కృషి చేస్తుందని కొనియాడారు. కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఎన్ఈపీ-2020ను రద్దు చేయాలి

- టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కోశాధికారి లక్ష్మారెడ్డి



నవతెలంగాణ-సంగారెడ్డి
ఎన్ఈపీ-2020ను రద్దు చేయాలని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కోశాధికారి టి.లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా 24వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు టీఎస్‌యూటీఎఫ్ సంగారెడ్డి జిల్లా కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కోశాధికారి లక్ష్మారెడ్డి పతాకాన్ని ఆవిష్కరించారు. తదనంతరం ఆయన మాట్లాడుతూ నూతన విద్యా విధానం 20-20 ద్వారా ప్రభుత్వ విద్యారంగాన్ని కేంద్రీకరణ, వ్యాపారీకరణ, ప్రైవేటీకరణ, కాషాయీకరణ వైపు తీసుకువెళ్లే ప్రయత్నం జరుగుతోందన్నారు. దీన్ని ఎస్టిఎఫ్ఐ తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు. ఎన్ఈపీ-2020ను రద్దుచేసి కొత్త పాలసీని తీసుకురావాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఉద్యోగుల ఆదాయ మినహాయింపు పరిమితిని పెంచుతామని హామీ ఇచ్చి పెంచకపోవడం ఆక్షేపనీయమని తెలిపారు. వెంటనే ఆదాయం మినహాయింపు పరిమితిని 8 లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు. అసంబద్ధమైన కాంట్రిబ్యూటరీ పెన్షన్ పథకాన్ని పీఎఫ్ఆర్‌డీఏ చట్టం రద్దు చేసి తొలగించాలన్నారు. అప్పటివరకు ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో దేశవ్యాప్త ఉద్యమం ఉధృతం చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వై. జ్ఞాన మంజరి, జిల్లా అధ్యక్షులు కే. అశోక్, ప్రధాన కార్యదర్శి బి. సాయిలు, ఉపాధ్యక్షులు కాశీనాథ్ జాదవ్, కోశాధికారి పి. శ్రీనివాసరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం. అమరేశ్వరి, ఎం. శామయ్య, జిల్లా కార్యదర్శిలు బి. సాయి తేజ, బి. అరుణశ్రీ,, ఎం. నరేష్, వి. అనురాధ,సిహెచ్. కృష్ణంరాజు, కే. సుదర్శన్, ఆర్. సింహాచలం, చందర్ రాథోడ్ నాయకులు విజయానంద్, వెంకయ్య, శ్యాంప్రసాద్, ఎం. సుచరిత, జగన్మోహన్, శ్రీరామ్ నాయక్, అంజయ్య, హనుమాన్లు విష్ణు, సైమన్, హరి సింగ్, యాదయ్య, మనోహర్, దుర్గయ్య, వాసు నాయక్, నరేందర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

సీపీఎస్ విధానం రద్దు చేయాలి

- పెండింగ్ బిల్స్ క్లియర్ చేయాలని కలెక్టరేట్ వద్ద ధర్నా



నవతెలంగాణ-సంగారెడ్డి
సీపీఎస్ విధానం రద్దు చేయాలని, పీఆర్సీ కమిటీ, అయ్యార్ ప్రకటించాలని ఎన్ ఈ పి-2020 రద్దు, ఉపాధ్యాయుల బదిలీ పదోన్నతులు తదితర డిమాండ్స్ పరిష్కారం కోరుతూ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ సంగారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో శనివారం సంగారెడ్డి పట్టణంలోని ఐబి నుండి కలెక్టరేట్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా యుఎస్పిసి రాష్ట్ర నాయకులు టి.లక్ష్మారెడ్డి, జిల్లా నాయకులు కే.అశోక్, నాగారం శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సిపిఎస్ విధానం రద్దు చేస్తూ వెంటనే ఉత్తర్వులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు వేతన సవరణ కమిటీ వేసి జూలై 1 నుండి అయ్యార్ ప్రకటించాలని అని అన్నారు. ఉపాధ్యాయుల బదిలీలు పదోన్నతులు నిర్వహించాలని అన్నారు నూతన విద్యా విధానం 20-20ని రాష్ట్రంలో అమలు చేయకూడదని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. భాషా పండితులు పీఈటీల పదోన్నతులపై కొన్న న్యాయపరమైన చిక్కులు తొలగించి పదోన్నతులు ఇవ్వాలని అన్నారు. జీవో 317 బాధితులకు న్యాయం చేయాలని స్పెషల్ టీచర్లకి నేషనల్ ఇంక్రిమెంట్స్ ఇవ్వాలని కోరారు. పర్యవేక్షణ అధికారుల పోస్టులను భర్తీ చేయాలని ఈ హెచ్ ఎస్ పథకాన్ని ఉద్యోగులపై భారం వేయకుండా ప్రభుత్వమే సక్రమంగా నిర్వహించాలని అన్నారు .ఎయిడెడ్ గురుకుల మోడల్ స్కూల్ కేజీబీవీ యుఆర్ఎస్ లలో పనిచేస్తున్న ఉద్యోగులకు హెల్త్ కార్డ్స్ జారీ చేయాలని ఉద్యోగ ఉపాధ్యాయ పెంచినందుకు నెల మొదటి రోజున జీతాలు వేయాలని అన్ని రకాల పెండింగ్ బిల్స్ వెంటనే విడుదల చేయాలని వారు కోరారు.కేజీబీవీ యుఆర్ఎస్ సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగులకు బేసిక్ పే ఇచ్చి రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ రాష్ట్ర నాయకులు వై.జ్ఞానమంజరి, జిల్లా నాయకులు బి. సాయిలు, అనుముల రామచందర్, కాశీనాథ్ జాదవ్, పి. శ్రీనివాసరావు, లక్ష్మయ్య, యాదవ్, ఎం. శామయ్య, సోమశేఖర్, ఎం. అమరేశ్వరి, సంజీవయ్య, బి. అరుణశ్రీ, ప్రశాంతి, బి. సాయితేజ, జనార్దన్ రెడ్డి, ఎం. నరేష్, నాజర్ పటేల్, సిహెచ్. కృష్ణంరాజు, గీతా మాలిని, చందర్ రాథోడ్, విజయ భాస్కర్, కే. సుదర్శన్, పాండురంగారెడ్డి, ఆర్. సింహాచలం, ఎం.విజయానంద్, హరి సింగ్, భాస్కర్, జగన్మోహన్, సాయిలు చారి, బి. అశోక్, నాగేశ్వర్,ఏ. వెంకయ్య, బిచ్చయ్య, జి. ప్రభాకర్, రవీందర్ నాయక్, శ్యాంప్రసాద్, నర్సింలు, శ్రీరామ్ నాయక్, యాదయ్య, దుర్గయ్య ప్రకాష్ రావు, నరేందర్, సాయన్న, సుభాష్, సత్యనారాయణ టీఎస్ సిపి ఎస్ఇయు నాయకులు పోలా శ్రీనివాస్, రామచందర్, మల్లేష్, ఆంజనేయులు పాల్గొన్నారు.

అందరికీ దళిత బంధు ఇవ్వాలని రాస్తారోకో



నవతెలంగాణ-గుమ్మడిదల
దళిత కుటుంబాలందరికీ దళిత బంధు పథకం ఇవ్వాలని కోరుతూ గుమ్మడిదల మండలం నల్లవల్లి గ్రామంలోని ప్రధాన రహదారిపై శనివారం దళితులు మహిళలు రాస్తారోకో నిర్వహించారు. గ్రామంలో సుమారు 123 మంది దళిత కుటుంబా లు ఉండగా కేవలం 18 మంది బీఆర్ఎస్ కార్యకర్తలకు మాత్రమే కేటాయించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే మిగతా 105 కుటుంబాలను ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమా నికి కాంగ్రెస్ పార్టీ గ్రామస్థాయి నాయకులు మద్దతు పలికారు. గ్రామంలో ఉన్న దళితులందరికీ సముచిత న్యాయం కల్పించే విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని, లేనిపక్షంలో తగిన మూల్యం చెల్లించే సమయం ఆసన్నమైందని హెచ్చరించారు. దళితులు మహిళలు కెసిఆర్ దిష్టిబొమ్మను దానం చేస్తూ కేసీఆర్ డౌన్ డౌన్ మండల ప్రజా ప్రతినిధులు డౌన్ డౌన్ అం టూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ రాధిక రవీందర్ మాట్లాడుతూ గ్రామంలో ఉన్న దళిత కుటుంబాలన్నిటికీ దళిత బందును కేటాయించాలని డిమాండ్ చేశారు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి నల్లవల్లి గ్రామ దళితులపై ప్రత్యేక చొరవ తీసుకొని అర్హులైన దళిత కుటుంబాలకు దళిత బంధు పథకం కేటాయించా లని కోరారు. ఈ విషయమై సర్పంచ్ దోమడుగు శంకర్ వివరణ కోరగా తెలంగాణ రాష్ట్ర స్థాయి పాలసీ కావడంతో గ్రామ సర్పంచిగా సమస్య పరిష్కరించడం తన స్థాయి కాదని అన్నారు. గ్రామంలోని దళిత కుటుంబాల సభ్యులంతా కలిసి రాస్తారోకో నిర్వహిస్తున్నట్లు మండల ప్రజా ప్రతినిధులతో పాటు నియోజకవర్గ ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి తన ప్రయత్నం తాను చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కిష్టా గౌడ్, వెంకటమ్మ స్రవంతి, మణెమ్మ ఇందిరా, రాజు, మధు, రాజు, శివకుమార్, రమేష్ కుమార్, మల్లేష్, రాజు, శివకుమార్, శంకర్, రమేష్, సుశీల, యాదమ్మ మంజుల, లత, మణెమ్మ, గ్రామ మహిళ లు యువకులు దళితులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యల కోసం నిరంతర పోరాటం

- ఏఐఎస్ఎఫ్ ఆవిర్భావ దినోత్సవం

నవతెలంగాణ-నారాయణఖేడ్: దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన ఏఐఎస్ఎఫ్ నేడు విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం నడుం బిగించిందని ఏఐఎస్ఎఫ్ మాజీ జిల్లా నాయకులు ఆనంద్ అన్నారు. ఏఐఎస్ఎఫ్ 87వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శనివారం నారాయణఖేడ్ పట్టణంలో ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 1936 ఆగస్టు 12వ తేదీన ఉత్తరప్రదేశ్ రాష్ట్ర లక్నోలో ఏఐఎస్ఎఫ్ ఆవిర్భవించిందని, పొత్తిళ్ళ దశలోనే స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొందన్నారు. ఎందరో విద్యార్థులు ఈ పోరాటంలో అమరులయ్యారన్నారు. ఇంతటి ఘన చరిత్ర మరే విద్యార్థి సంఘానికి లేదన్నారు. చదువుతూ పోరాడు, చదువు కోసం పోరాడు నినాదంతో ఏఐఎస్ఎఫ్ పనిచేస్తోందన్నారు. కేంద్ర, రాష్ట్రాలు విద్యార్థి వ్యతిరేక విధానాలను అమలు చేస్తున్నాయని విమర్శించారు. బిజెపి విద్యను కాషాయీకరించి,శాస్త్రీయ దృక్పథాన్ని దెబ్బతీస్తున్నదన్నారు. రాష్ట్రం విద్యార్థుల చదువు పట్ల నిర్లక్ష్యం వహిస్తోందన్నారు. ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు పేరుకుపోయాయన్నారు. జూన్ 1వ తేదీన జూనియర్ కళాశాలలు ప్రారంభిస్తే నాటికి పాఠ్య పుస్తకాల ముద్రణ చేయలేదన్నారు. ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలను జూన్ 12న తెరిస్తే పాఠ్యపుస్తకాలను, ఏకరూప దుస్తులను, నోటు పుస్తకాలను సిద్ధం చేయలేదన్నారు. ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజుల నియంత్రణ మరిచిందన్నారు. నాణ్యమైన విద్య పేద విద్యార్థులకు అందని ద్రాక్షగా మారుస్తోందన్నారు. ఏ ఎస్ ఎఫ్ లో చేరి సమస్యల పరిష్కారం కోసం పోరాటానికి సిద్ధం కావాలన్నారు. ఏఐఎస్ఎఫ్ డివిజన్ కార్యదర్శి సీహచ్. అశోక్, టి. కుమార్నాయకులు జి.ప్రవీణ్, ఇసాక్. ప్రేమ్ కుమార్, శ్రీమాన్ అరవింద్, ప్రభుత్వ హాస్పిటల్ డాక్టర్, నర్సులు పాల్గొన్నారు

బాధితుడికి పరామర్శ



నవతెలంగాణ-నారాయణఖేడ్
సిర్గపుర్ మండల కడ్పల్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు నందు పటేల్ గారు నిమ్స్ ఆసుపత్రిలో బ్రెయిన్ సర్జరీ చికిత్స చేయించుకున్నారు. శనివారం నిమ్స్ ఆస్పత్రికి పిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు మాజీ ఎంపీ సురేష్ షేట్కర్ వెళ్లి నందు పటేల్‌ను పరామర్శించారు. విఠల్ రెడ్డి, బస్వరాజ్ కొండాపూర్,అశోక్ ,సంజీవ్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి ఉత్తమ లైబ్రేరియన్‌గా రాజ్‌కుమార్



- మంత్రి సబితా ఇంద్రారెడ్డి చేతుల మీదుగా అవార్డు

నవతెలంగాణ జోగిపేట
రాష్ట్రస్థాయి ఉత్తమ లైబ్రేరియన్‌గా జోగుపేట గ్రంథాలయ శాఖ లైబ్రేరియన్ రాజ్ కుమార్ ఎంపికయ్యారు. జాతీయ గ్రంథ పాలకుల దినోత్సవ సందర్భంగా శనివారం హైదరాబాదులో నిర్వహించిన అవార్డుల కార్యక్రమంలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. ఆయన మాట్లాడుతూ అవార్డు రావడం పట్ల సంతోషంగా ఉందని, అవార్డుతో తనపై మరింత బాధ్యత పెరిగిందని ఆయన అన్నారు. సేవల్లో ఎలాంటి నిర్లక్ష్యం చేయకుండా అంకితభావంతో పనిచేస్తానని ఆయన తెలిపారు.

ఎమ్మెల్యే సమక్షం లో బి ఆర్ ఎస్ లో చేరుతున్న కంగ్టి కాంగ్రెస్ నాయకులు



నవతెలంగాణ -నారాయణఖేడ్
ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి సమక్షంలో శనివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కంగ్టి మండలానికి చెందిన తుర్కావడ్గావ్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి బీఆర్ఎస్ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. తమ ప్రాంతంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి బీఆర్ఎస్‌లో చేరినట్టు తెలిపారు. ఎం.దేవిదాస్, ఎం. బాబు, ప్రకాష్, సతీష్, దయానంద్, ఎస్ దయానంద్ పాల్గొన్నారు.

స్వయం ఉపాధితో అభివృద్ధి

- టీఎస్ఐడీసీ చైర్మన్ మొహమ్మద్ తస్వీర్



నవతెలంగాణ-జహీరాబాద్
స్వయం ఉపాధితోనే అభివృద్ధి సాధ్యమని టీఎస్ ఐ డి సి చైర్మన్ మహమ్మద్ తనివిర్ అన్నారు. శనివారం జహీరాబాద్ పట్టణంలోని పస్తాపూర్ ఎక్స్ రోడ్ సమీపంలో శనివారం రాయల్ టింబర్ డిపోను ఆయన ప్రారంభించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాలవారు స్వయం ఉపాధితో అభివృద్ధి చెందాలని ముఖ్యమంత్రి కేసీఆర్ లక్ష రూపాయల చొప్పున బ్యాంకు గ్యారంటీ లేకుండా ఇవ్వడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ కుదుబోద్దిన్ రైతు సమితి అధ్యక్షులు తాజుద్దీన్, నాయకులు బసిద్ అలీ అక్బర్ పాల్గొన్నారు.

శ్రీనివాస్ తల్లి భౌతికకాయానికి నివాళి



నవతెలంగాణ-నారాయణఖేడ్
మండలంలోని కాంజీపూర్ గ్రామపంచాయతీ పరిధిలో కొత్తపల్లి పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్ తల్లి మరణించారు. భౌతికకాయాన్ని నారాయణఖేడ్ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి సందర్శించి నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల బీఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు పరమేష్,సంజీవ్ రావు పేట్ గ్రామ పార్టీ అధ్యక్షులు ఉమ్మిల పోచయ్య,నాయకులు సాయిలు ఉన్నారు.

మెదక్ 3 నవతెలంగాణ
ఆదివారం 13 ఆగస్టు 2023

పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలి



నవతెలంగాణ-చేగుంట : పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకా వేయించడం వల్ల రోగ నిరోధక శక్తి పెరిగి మరణాలు సంభవించకుండా ఉంటాయని, వెటర్నరీ అసిస్టెంట్ రామకృష్ణ అన్నారు. చేగుంట మండలం ఉల్లి తిమ్మాయిపల్లి గ్రామంలో శనివారం పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగు నెలలు నిండిన గోజాతి, గేదజాతి, పశువుల కు ప్రభుత్వం అందించిన ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలన్నారు. వ్యాధి సోకడం వల్ల పశువులలో పాల ఉత్పత్తి తగ్గి, కాలి గిట్టల మధ్య, నోటిలోని పుండ్లు, ఏర్పడి మేత మేయక నీరసించి పోతాయన్నారు. కొన్నిసార్లు మరణం సంభవించే అవకాశాలు చాలా ఎక్కువగా ఉంటుందని, అందుకే రైతులు పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకా వేయించడం వల్ల రోగ నిరోధక శక్తి పెరిగి మరణాలు సంభవించకుండా ఉంటాయని, ఈ టీకాల కార్యక్రమం ప్రతి ఒక్క పాడి రైతు వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నిరుడు సత్తెమ్మ, గోపాలమిత్ర ప్రశాంత్ కుమార్, ప్రభుదాస్, రైతులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతున్న మహిళకు కత్తి పరామర్శ



నవతెలంగాణ-నార్సింగి

మండల కేంద్రానికి చెందిన దొంతి పోచమ్మ ఇటీవల ఆత్మహత్య యత్నానికి పాల్పడింది. విషయం గమనించిన కుటుంబ సభ్యులు ఆమెను చికిత్స కోసం సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కార్యనిర్వహక సభ్యురాలు, తెలంగాణ కాంగ్రెస్ అధికార ప్రతినిధి, దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ నాయకురాలు కత్తి కార్తీక గౌడ్ ఆసుపత్రికి వెళ్లి బాధితురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అనంతరం పోచమ్మ ఆరోగ్య విషయమై వైద్యులతో మాట్లాడారు. ఆమెకు మెరుగైన చికిత్స అందజేయాలని డాక్టర్లకు సూచించారు. కుటుంబ సభ్యులకు ఎలాంటి సహాయం కావాలన్నా తాను తోడ్పాటు అందిస్తానని హామీ నిచ్చారు. ఈ సందర్భంగా దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొత్త దేవి రెడ్డి, టీపీసీసీ మాజీ ఆర్గనైజింగ్ సెక్రటరీ కర్నాల్ శ్రీనివాస్ రావు, వీరగోని శ్రీనివాస్ గౌడ్, మల్లేశం, ఐరేని సాయతేజ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

వెస్లీ గ్రౌండ్‌లో ప్రీమియర్ లీగ్ సీజన్ 3ని ప్రారంభించిన చైర్మెన్



నవ తెలంగాణ-మెదక్ టౌన్

మెదక్ వెస్లీ స్కూల్ గ్రౌండ్‌లో ప్రీమియం లీగ్ సీజన్ 3ని మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్ ప్రారంభించారు. మెదక్ పట్టణంలోని వెస్లీ స్కూల్ గ్రౌండ్ క్రీడాకారులను పరిచయం చేసుకొని బ్యాటింగ్ చేసి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు లింగారెడ్డి, నిర్వాహకులు పెద్ద సంఖ్యలో క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

సీపీఎస్ రద్దు కోరుతూ నాంపల్లి బహిరంగ సభకు తరలి వెళ్లిన ఉపాధ్యాయులు



నవతెలంగాణ-చేగుంట

చేగుంట మండల కేంద్రంలోని టీఎస్ సీపీఎస్ఈయు ఆధ్వర్యంలో సిపిఎస్ రద్దు కోరుతూ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో జరిగే బహిరంగ సభకు శనివారం ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు. తపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి చల్ల లక్ష్మణ్ మాట్లాడుతూ ఉపాధ్యాయ డిమాండ్స్ పీఆర్‌సీ కమిటీ ఏర్పాటు చేసి, మధ్యంతర భృతి ఇవ్వాలని, సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి, ఓపిఎస్ విధానాన్ని అమలు చేయాలని, జీవో 317 బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నాం అన్నారు. సిపిఎస్ అనేది రాష్ట్ర పరిధిలోని అంశమని, రాజస్థాన్, పంజాబ్, హిమాచల్ ప్రదేశ్ ,ఝార్ఖండ్ ,రాష్ట్రాలలో రద్దు చేసినట్లు మన రాష్ట్రంలో కూడా రద్దు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల ఉపాధ్యాయులు రావుల వెంకటేష్, మనోహర్రావు, చల్ల రామకృష్ణ, పెంటా గౌడ్, ఆంజనేయులు, మధు, రమేష్, శంకర్ ,దేవానంద్ ,ప్రవీణ్, అమరేశ్వరి, ప్రశాంత, సంకీర్తన, మల్లేష్, శేఖర్, శ్రీనివాస్, నవీన్, రత్నాకర్, నర్సాగౌడ్ ,నరేష్, సిద్దు, పాల్గొన్నారు.

గొల్ల కురుమల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

ఎంపీపీ స్వరూప నరేందర్ రెడ్డి
జెడ్పీటీసీ రమేష్ గౌడ్



నవతెలంగాణ-వెల్దుర్తి

గొల్ల కురుమల ఆర్థిక అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తున్నదని ఎంపీపీ స్వరూప నరేందర్ రెడ్డి, జెడ్పీటీసీ రమేష్ గౌడ్ అన్నారు. రెండో విడత గొర్రెల యూనిట్ల పంపిణీలో భాగంగా శనివారం మండల పరిధిలో రామయ్య పల్లి గ్రామపంచాయతీ పరిధిలో 28 యూనిట్లకు 32 మందికి పంపిణీ చేయడం జరిగిందని జిల్లా పశువైద్యాధికారి వెంకటయ్య తెలిపారు. గొర్రెల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీపీ స్వరూప నరేందర్ రెడ్డి, జెడ్పిటిసి రమేష్ గౌడ్ మాట్లాడుతూ గొల్ల కురుమల కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి చెందిందుకే ప్రభుత్వం గొర్రెల పంపిణీ పథకాన్ని ప్రారంభించిందన్నారు. ఒక లబ్ధిదారునికి 1.75 లక్షల యూనిట్ విలువతో 20 గొర్రెలు ఒక్క పొట్టేలు ఇవ్వనున్నట్లు తెలిపారు అన్ని వర్గాల ప్రజలకు సమ న్యాయం చేయాలన్నది సీఎం కేసీఆర్ సంకల్పమన్నారు దేశంలో ఎక్కడ లేని విధంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అన్నారు గొర్రెలు తీసుకున్న లబ్దిదారులు కండ్లల్లో ఆనందం చూస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న ప్రభుత్వాని కి ప్రతి ఒక్కరు అండగా నిలవాలన్నారు . ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ నారాయణ గోపాల్ రెడ్డి, మండల పశువైద్యాధికారి లక్ష్మి ఫజల్ ఆరెగూడెం, సర్పంచ్ పాల్వంచ శేఖర్, వెటర్నరీ సిబ్బంది గొల్ల కురుమలు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రానికి చెందిన చౌదర్ పల్లి రాజవ్వ(75)గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం ఉదయం మృతి చెందారు. కంఠారెడ్డి తిరుపతిరెడ్డి సహకారంతో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి పంజా మహేందర్ ఆధ్వర్యంలో మృతురాలి కుమారుడు తిరుమల్‌కు రూ.5వేల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు ధాత్రిక మారుతి, పట్టణ అధ్యక్షులు నసీరుద్దీన్, పెద్ద పైడి రాజిరెడ్డి,పంజా బాబు,తదితరులు పాల్గొన్నారు.

సాహిత్యం సమాజానికి మంచి చేయాలి



నవ తెలంగాణ-సిద్దిపేట

సాహిత్యం సమాజానికి మంచి చేసేదిగా ఉండాలని ముఖ్య అతిథి, సభాధ్యక్షులు డా.దాశరథుల బాలయ్య, సువర్ణ దేవిలు అన్నారు. స్థానిక ప్రెస్ క్లబ్ లో సిద్దిపేట జిల్లా రచయితల సంఘం (సిరసం), శ్రీ వాణీ సాహిత్య పరిషత్ ఆధ్వర్యంలో జరిగిన సాహిత్య కార్యక్రమములో ప్రముఖ కవి అమ్మన చంద్రా రెడ్డి రచించిన శ్రీ పంచ ముఖ వీరాంజనేయ శతక ము, ప్రముఖ కవి పెందోట వెంకటేశ్వర్లు రచించిన గెలుపుల ప్రసాదం (గేయ సంపుటి) పుస్తకాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి సామ సువర్ణా దేవి సభాధ్యక్షులుగా వ్యవహరించగా, ముఖ్య అతిథిగా డా.దాశర థుల బాలయ్య హాజరయ్యారు. వర్కోలు లక్ష్మయ్య శ్రీ పంచముఖ వీరాంజనేయ శతకమును సమీక్ష జేయగా, అనిశెట్టి సతీష్ గెలుపుల ప్రసాదం (గేయ సంపుటి)ను సమీక్షించారు. ఈ కార్యక్రమంలో కవులు కొమురవెల్లి అంజయ్య, మిట్టపల్లి పరశురాములు, ఎడ్ల లక్ష్మి, కే.వై.గిరి, టి.విష్ణుమూర్తి, కే.రాములు, దామోదర్ , మహమూద్ పాషా, సురేందర్, సంతోష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ గణన షురూ

- మూడు దశల్లో వివరాల సేకరణ
- సాంకేతికత ఆధారంగా సర్వే
- అగ్రి సెన్సస్ పేరిట ప్రత్యేక మొబైల్ యాప్
- 31 వరకు పూర్తి చేయాలి



నవతెలంగాణ-మెదక్

జిల్లాలో వ్యవసాయ గణన షురూ అయింది. ప్రతి ఐదు సంవత్సరాలకు ఒక్కసారి నిర్వహించే వ్యవసాయ గణనను ఈసారి మాన్యువల్‌గా కాకుండా డిజిటల్ సర్వేకు శ్రీకారం చుట్టారు. జిల్లా ప్రణాళిక, వ్యవసాయ శాఖ సంయుక్తంగా సర్వే చేపట్టనున్నారు. మూడు దశల్లో చేపట్టేటువంటి 11 వ గణన ఈ నెల 31 వరకు పూర్తి చేయాలని నిర్ణయించారు. జిల్లాలో 21 మండలాలు, 469 గ్రామ పంచాయతీలు ఉండగా, 2,75,425 మంది చిన్న సన్నకారు, పాక్షిక, మధ్యస్థ, పెద్ద రైతులు ఉన్నారు. ప్రతి రెవెన్యూ గ్రామాన్ని ఒక యూనిట్‌గా తీసుకొని మూడు దశల్లో వ్యవసాయ గణన చేపట్టనున్నారు. రైతు పేరు, సామాజిక స్థితి, భూమి విస్తీర్ణం వివరాలు, వ్యక్తిగత సాగు, ఉమ్మడి సాగు, సంస్థాగత సాగు, పురుషులు, మహిళలు, ట్రాన్స్ జెండర్ వారీగా వివరాలు తెలుసుకోనున్నారు. ఈ గణనకు ఛైర్మెన్‌గా కలెక్టర్, కన్వీనర్‌గా ముఖ్య ప్రణాళిక అధికారి, సభ్యులుగా వ్యవసాయ, పశుగణన, హార్టికల్చర్, నీటిపారుదల జిల్లా అధికారులు పర్యవేక్షించనున్నారు. గణన నిర్వహించడాని సిబ్బందికి బాధ్యతలను అప్పగించారు. ఇందులో 76 మంది వ్యవసాయ విస్తరణాధికారులు క్షేత్ర స్థాయిలో పని చేయనున్నారు. అలాగే ఏఓలు, ఒక ఉప గణాంకాధికారి, మండల ప్రణాళిక గణాంక అధికారులు, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్లు పర్యవేక్షకులుగా వ్యవహరిస్తూ సాంకేతిక సలహాలు అందించనున్నారు.



మూడు దశలలో గణన

వ్యవసాయ గణన మూడు దశలలో పూర్తి చేయనున్నారు. మొదటి దశలో ధరణి పోర్టల్ ఆధారంగా రైతు పేరు, సామాజిక స్థితి, భూ విస్తీర్ణ వివరాలు, వ్యక్తిగత సాగు, ఉమ్మడి సాగు, పురుషులు, మహిళా రైతులు వంటి పూర్తి వివరాలు యాప్‌లో నమోదు చేస్తారు. అలాగే రెండవ దశలో ప్రణాళిక శాఖ నిర్దేశించిన టిఆర్ఏఎస్ (టైమ్ లీ రిపోర్టెడ్ అగ్రి స్టాటిస్టిక్స్) గ్రామాల్లో 20 శాతం రైతుల స్థితిగతులను నమోదు చేస్తారు. చివరగా మూడవ దశలో పంటల సాగుకు చేస్తున్న వ్యయం, వినియోగిస్తున్న యంత్ర పరికరాల వివరాలను నమోదు చేయాల్సి ఉంటుంది.

అగ్రి సెన్సస్ పేరిట ప్రత్యేక యాప్

దేశ వ్యాప్తంగా మాన్యువల్‌గా నిర్వహిస్తున్న వ్యవసాయ గణనను తెలంగాణ రాష్ట్రంలో మొదటిసారిగా సాంకేతికతను ఉపయోగించి సర్వే చేపట్టనున్నారు. స్మార్ట్ ఫోన్లు, ట్యాబ్ ద్వారా డిజిటల్ విధానంలో ధరణి పోర్టల్ ఆధారంగా రైతుల సమగ్ర సమాచారాన్ని సేకరించనున్నారు. రైతు బంధు పథకానికి రైతుల నుంచి తీసుకున్న ఆధార్ కార్డులు, వ్యవసాయ భూముల విస్తీర్ణం, పంటల సాగు తదితర వివరాలను ఆన్లైన్లో పొందు పరుచగా, వాటి ఆధారంగా వ్యవసాయ గణనలో అదనపు సమాచారం తీసుకోనున్నారు. ప్రత్యేక యాప్ ద్వారా స్మార్ట్ ఫోన్లు, ట్యాబ్ ను ఉపయోగించి, పూర్తి వివరాలను పొందుపరుస్తారు. ఏఈఓలు క్లస్టర్ పరిధిలోని గ్రామాలకు వెళ్లి క్షేత్రస్థాయిలో పూర్తి వివరాలు సేకరిస్తున్నారు. అయితే గతంలో పోలిస్తే ప్రస్తుతం రైతుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు.



అన్నదాతల సంక్షేమానికి దోహదపడుతుంది



రాజర్షి షా, కలెక్టర్, మెదక్

వ్యవసాయ గణన ద్వారా రైతుల జీవన స్థితిగతులు, సాగు పంటల స్వరూప స్వభావాన్ని తెలుసుకోవచ్చు. అన్నదాతలకు సంక్షేమ పథకాలను ఇవ్వడంతో పాటు ఇతర కార్యక్రమాల అమలుకు ఈ గణన దోహదపడుతుంది. రైతుల ఆదాయ, వ్యయాలను పరిగణలోకి తీసుకొని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుంది.

గిట్టుబాటు ధర కల్పించే వీలుంటుంది



గోవిందు, జిల్లా వ్యవసాయ అధికారి, మెదక్

వ్యవసాయ గణన ద్వారా రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించే వీలుంటుంది. మన్యువల్‌గా కాకుండా ధరణి పోర్టల్ ఆధారంగా పూర్తి వివరాలను సాంకేతికత ఆధారంగా సర్వే చేసి వివరాలను నమోదు చేయనున్నాము. ఇందుకోసం అగ్రి సెన్సస్ పేరిట ప్రత్యేకంగా మొబైల్ యాప్‌ను రూపొందించడం జరిగింది. జిల్లా వ్యాప్తంగా 76 మంది ఏఈఓలు యాప్ డౌన్ లోడ్ చేసుకొని ఈనెల 31 వరకు గణన పూర్తి చేయనున్నారు.

రైతుల స్థితిగతులు తెలుసుకోవచ్చు



కృష్ణయ్య, సీపీఓ, మెదక్

2021-22కు సంబంధించి 11వ వ్యవసాయ గణన పూర్తి సాంకేతికత ఆధారంగా చేపట్టడం జరుగుతుంది. గ్రామాల్లో రైతుల స్థితిగతులను తెలుసుకునే అవకాశం ఉంటుంది. వ్యవసాయ శాఖ సంయుక్తంగా చేస్తున్న ఈ గణన వలన రైతుల పూర్తి సమాచారం యాప్‌లో నిక్షిప్తమై ఉంటుంది. ఉప ప్రణాళిక, మండల ప్రణాళిక గణాంక అధికారులు పర్యవేక్షిస్తున్నారు.

కొండాపూర్ గ్రామానికి ప్రధానరోడ్డును వేయించండి

టీఎస్ఐఐసి జోనల్ మేనేజర్‌కు వినతి చేసిన గ్రామ సర్పంచ్



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

గ్రామ శివారులో పరిశ్రమలు ఏర్పడుతుండడంతో తమ గ్రామ ప్రధాన రోడ్డు పూర్తిగా ధ్వంసమవుతుందని, దాంతో ప్రజలు ఇబ్బందులకు గురౌతున్నట్లు తమ గ్రామానికి ప్రదాన రోడ్డును పెంచి వేయించాలని కొండాపూర్ గ్రామ సర్పంచ్ చింతల మమత రవిముదిరాజ్ టీఎస్ఐఐసి జోనల్ మేనేజర్‌ను కోరారు. శనివారం గ్రామ ఉపసర్పంచ్ వెంకటేశ్ వార్డు సభ్యులతో కలిసి వినతి పత్రం అందజేశారు. మండలంలోని కొండాపూర్ గ్రామ శివారులో టీఎస్ఐఐసీ ద్వార 190 ఎకరాల భూమిని పరిశ్రమలకు కేటాయించారు. కాగా పరిశ్రమల పనులు కూడా ప్రారంభమయ్యాయి. దాంతో పరిశ్రమలలోకి వచ్చే బారీ వాహనలతో అలాగే కొండాపూర్‌కు వచ్చే రహదారిలో కూడా అనేక పరిశ్రమలు ఉండడంతో గ్రామ ప్రధాన రోడ్డు ధ్వంసమవుతుంది. దాంతో గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పుడుతున్నారు. దాంతో గ్రామ సర్పంచ్ చింతల మమత రవిముదిరాజ్ ఆద్వర్యంలో గ్రామ ప్రదాన రోడ్డును పెంచి నూతనంగా రోడ్డును వేయాలంటూ టీఎస్ఐఐసి జోనల్ మేనేజర్ మాధవిని కలిసి వినతి పత్రం అందజేశారు. తమ గ్రామ శివారులో పరిశ్రమలు వస్తున్నందుకు తమకు పూర్తి సంతోషంగా ఉందని పరిశ్రమల ఏర్పాటుతో గ్రామం అభివృద్ధి చెందుతుందని తాము పరిశ్రమల ఏర్పాటుకు మా వంతు తోడు ఎప్పటికి ఉంటుందని తెలిపారు. గ్రామం నుండి పరిశ్రమలకు కేటాయించిన స్థలం సుమారు కిలో మీటర్ పైన ఉంటుందుని అందులో నుండి కిలో మీటర్ వరకు ప్రదాన రోడ్డును టీఎస్ఐఐసి ద్వార అభివృద్ధి చేసి గ్రామ ప్రజలతో పాటు పరిశ్రమలకు వచ్చే వాహన దారుల ఇబ్బందులను కూడా తొలగించాలని సర్పంచ్ చింతల మమత రవిముదిరాజ్ కోరారు. దాంతో జోనల్ మేనేజర్ మాధవి రోడ్డు ఏర్పాటుకు అంగీకరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పాల్గొన్నారు.

సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి

యూఎస్పిసి ఆధ్వర్యంలో టీచర్ల ఆందోళన



నవతెలంగాణ-మెదక్ టౌన్

కంట్రిబ్యూషన్ పెన్షన్ స్కీం (సీపీఎస్) విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యూఎస్పీసి) స్టీరింగ్ కమిటీ సభ్యులు శ్రీనివాస్ రావ్, టీపీటీఎఫ్ మెదక్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సంగయ్య, వెంకట్రామిరెడ్డిలు డిమాండ్ చేశారు. యూఎస్పిసి రాష్ట్ర కమిటి పిలుపు మేరకు శనివారం మెదక్ జిల్లా కేంద్రంలో బైక్ ర్యాలీ, ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జూలై 1 నుంచి ఐఆర్ ప్రకటించి, నిర్దిష్ట కాల పరిమితితో పీఆర్సీ కమిటిని ఏర్పాటు చేయాలన్నారు. 317 జీఓ బాధితులను సొంత జిల్లాలకు బదిలీ చేయాలని డిమాండ్ చేశారు. రూ 398 స్పెషల్ టీచర్ సర్వీసుకు నోషనల్ ఇంక్రిమెంట్ లు ఇవ్వాలన్నారు. టీచర్ల పదోన్నతులు, బదిలీలు, నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అన్ని ప్రాథమిక పాఠశాలలకు తరగతికి ఒక ఉపాధ్యాయుడిని కేటాయించాలన్నారు. పండిట్, పిఇటీల అప్ గ్రేడేషన్ పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. సిఎం హామీ మేరకు 5571 పీఎస్ హెచ్ఎం పోస్టులను మంజూరు



చేయాలన్నారు. అన్ని పాఠశాలలకు మనఊరు మనబడి వర్తింపజేయాలని, పథకానికి నిధులు కేటాయించి సత్వరమే మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. నగదు రహిత అపరిమిత ఆరోగ్య పథకాన్ని అమలుచేయాలని డిమాండ్ చేశారు. పాఠశాలల్లో పారిశుధ్య కార్మికులను నియమించాలన్నారు. అనంతరం టిపిటీఎఫ్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు కొండల్ రెడ్డి మాట్లాడుతూ పెరిగిన ధరలకు అనుగుణంగా గుడ్లు, మధ్యాహ్న భోజన యూనిట్ ధర పెంచాలన్నారు. ప్రతీ నెలా బిల్లులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ధనిక రాష్ట్రమని చెబుతున్న రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ నెల వేతనాలు ఒకటో తారీఖన ఇవ్వలేని దుస్థితిలో ఉందన్నారు. మెడికల్, సరెండర్ వంటి ఆర్థిక బిల్లుల చెల్లింపులో తీవ్ర జాప్యాన్ని నివారించాలన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి పద్మా రావ్, టిపిటీఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు యాదగిరి, ఉపాధ్యాయ దర్శిని ఎడిటర్ శశిధర్ రెడ్డి, యూఎస్పిసి నాయకులు బింలా నాయక్, రవీందర్ రెడ్డి, నాగరాజు, సురేందర్, శేకర్, యాదగిరి, గోపాల్, రాజయ్య, దేవీ సింగ్, హీరా లాల్, శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్, శీతల్ సింగ్, శేఖర్, ప్రేమ్ కుమార్, బాల పోచయ్య, నరసింహారావు, సత్యనారాయణ పాల్గొన్నారు.

14న సన్నాహక సదస్సు జయప్రదం చేయాలి

మెదక్ జిల్లా ఇంచార్జ్ లింగంపల్లి శ్రీనివాస్



నవతెలంగాణ-మెదక్

మాదిగల విశ్వరూప మహాసభను జయప్రదం చేయడంలో భాగంగా ఈనెల 14వ తేదీన మెదక్ పట్టణం ద్వారక ఫంక్షన్ హాల్‌లో జరుగనున్న సన్నాహక సదస్సును జయప్రదం చేయాలని మెదక్ జిల్లా ఇంచార్జ్ లింగంపల్లి శ్రీనివాస్ కోరారు. శనివారం మెదక్ పట్టణంలో మాదిగ ఉపకులాల నిరుద్యోగులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని మాదిగ మాదిగ ఉప కులాలు, సామాజిక న్యాయాన్ని సమర్థించే ప్రజాస్వామిక వాదులందరూ అధిక సంఖ్యలో పాల్గొని సన్నాక సదస్సును జయప్రదం చేయాలన్నారు. ముఖ్య అతిథిగా సామాజిక పరివర్తకులు మందకృష్ణ మాదిగ విచ్చేస్తునట్లు తెలిపారు. ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత కల్పించాలని, మాదిగల జనాభా నిష్పత్తి ప్రకారం రాజకీయ ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేస్తునట్లు తెలిపారు. ప్రస్తుత వర్షాకాల పార్లమెంట్ సమావేశంలో షెడ్యూల్ కులాల ఏబిసిడిల వర్గీకరణ చట్టబద్ధతకై కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి విడనాడాలన్నారు. తెలంగాణ, కేంద్ర ప్రభుత్వాల ఎంపీలు మాదిగల వర్గీకరణ విషయాన్ని లేవనెత్తి బిల్లు ఆమోదం అయ్యేంతవరకు ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మెదక్ నియోజకవర్గం కో-ఇంచార్జ్ అస్తగల్ల బాలరాజు, మహిళా విభాగం రాష్ట్ర నాయకులు లత, బుడగజంగాల, ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు శంకర్, కిరణ్, శ్రీశైలం, మల్లేశం, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల కోసం ఎవ్వరికీ డబ్బులు ఇవ్వద్దు



నవతెలంగాణ-నార్సింగి : సంక్షేమ పథకాల కోసం ఎవ్వరికీ డబ్బులు ఇవ్వద్దని మాజీ వైస్ ఎంపీపీ ఆకుల మల్లేష్ గౌడ్ అన్నారు. మండల కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నిరుపేదల సంక్షేమం కోసం ప్రవేశ పెట్టిన పథకాలే గృహ లక్ష్మి, దళిత బంధు, బీసీ బంధు, మైనారిటీలకు లక్ష రూపాయలు అని అన్నారు. ఈ పథకాలకు ఎంపిక ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా జరుగుతుందన్నారు. కొంత మంది నాయకులు అమాయకులైన దరఖాస్తు దారుల నుంచి పథకాలు మంజూరు చేస్తామని డబ్బులు దండుకుంటున్నారని తమ దృష్టికి వచ్చిందని మండిపడ్డారు. అమాయక ప్రజలను మోసం చేయడం ఆపాలని, ఇకనైనా వారు మారాలని హితవు పలికారు. సంక్షేమ పథకాలన్నీ నిరంతర ప్రక్రియగా సాగుతాయని, తొలి విడతలో మంజూరు కానీ వారికి మలి విడత లో మంజూరుకు ఆస్కారం ఉందన్నారు. ప్రజలు ఎవ్వరికీ డబ్బులు ఇవ్వద్దని, ఎవరైనా డబ్బులు డిమాండ్ చేస్తే తమకు తెలియజేయాలన్నారు. తాము విషయం ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్లి వారిపై తగు చర్యలు తీసుకునేలా చేస్తామన్నారు. ఈ సమావేశంలో మల్లేష్‌తో పాటు ఏ.ఎం.సీ వైస్ చైర్మన్ యెన్నం రాజేందర్ రెడ్డి, జప్తి శివనూర్ సర్పంచ్ షరీఫ్ షేక్, మాజీ ఏ.ఎం.సీ డైరెక్టర్ సిద్దు, మండల మైనారిటీ మాజీ అధ్యక్షుడు ఎండీ షఫీ, మాజీ ఎంపీటీసీ యాదగిరి, యూత్ నాయకుడు రాజశేఖర్ పాల్గొన్నారు.

ఎంపీ, మంత్రి చొరవతో చేగుంట రోడ్లకు మహర్దశ

100 పైసల ప్రొసిడింగ్ తేని బీజేపీ ఎమ్మెల్యే రఘునందన్ రావు
ఎంపీపీ, జెడ్పీటీసీలు



నవతెలంగాణ-చేగుంట

ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి, మంత్రి తన్నీరు హరీష్ రావుల ప్రత్యేక చొరవతో దుబ్బాక నియోజకవర్గం రోడ్లకు మహర్దశ లభించిందని, సుమారు రూ, 25 కోట్లు మంజూరు చేశారని, దుబ్బాకలో గెలిచిన బీజేపీ ఎమ్మెల్యే రఘునందన్ రావు 100 పైసలు కూడా తేలేదని, ఎంపీపీ మాసుల శ్రీనివాస్, జడ్పిటిసి శ్రీనివాస్, మెదక్ జిల్లా బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రంగయ్య గారి రాజిరెడ్డి లు అన్నారు. చేగుంట మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ చేగుంట మండలంలోని కరీంనగర్ గ్రామం నుంచి రుక్మాపూర్ బ్యూటీ రోడ్డుకు రూ,2,49 కోట్లు 3 కిలోమీటర్లు, బోనాల గ్రామం నుండి పిట్టల తండా వరకు రూ,2,40 కోట్లు, మూడు కిలోమీటర్లు, అలాగే పోతంశెట్టిపల్లి నుంచి పెద్ద శివనూర్ వరకు రూ,2,50 కోట్లు మూడు కిలోమీటర్ల వరకు సుమారు చేగుంట మండలానికి రూ.7.34 కోట్లు మంజూరు చేసి బ్యూటీ రోడ్లకు మహర్దశ కల్పించారన్నారు. దుబ్బాక నియోజకవర్గం బీజేపీ ఎమ్మెల్యే గెలిచి ఇప్పటివరకు నూరు పైసల ప్రొసిడింగ్ కూడా తేలేదని, కనీసం రోడ్డుపై పడ్డ గుంతల్లో తట్టెడు మట్టి కూడా పోయలేదన్నారు. దుబ్బాక నియోజకవర్గంలో ప్రజలకు కల్లబొల్లి మాటలు చెప్పి గద్దెనెక్కిన రఘునందన్ రావు, బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులకు ఫోటోలు దిగి, ఫోజులిచ్చి, శంకుస్థాపనలకు కొబ్బరికాయలు కొట్టి ఇవన్నీ పనులు తానే చేశానని చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. ఎమ్మెల్యే అయ్యాక ఎక్కడ ఏ అభివృద్ధి పనులు చేశారో తెలపాలన్నారు. బీఆర్ఎస్ పభుత్వాన్ని, ఎంపి ని విమర్శిస్తే ఊరుకునేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ పట్నం తానీష, మాజీ పిఎసిఎస్ చైర్మన్ నారాయణరెడ్డి, ఆనందం, సర్పంచి మహిపాల్, సతీష్, అంజిరెడ్డి ,రవి, శ్రీను, యాదగిరి, కొలుపులస్వామి వేణుగోపాల శర్మ తదితరులు పాల్గొన్నారు.

రోడ్ల నిర్మాణం కోసం రూ.3 కోట్ల ప్రొసీడింగ్స్



నవతెలంగాణ-నార్సింగి

మండలంలో పలు రోడ్ల నిర్మాణం పనులకు జెడ్పీటీసీ బానాపురం కృష్ణా రెడ్డి ప్రొసీడింగ్స్‌ను అందజేశారు. రోడ్ల నిర్మాణంలో భాగంగా నర్సంపల్లి జిల్లా పరిషత్ రోడ్డు నుంచి జేమ్లా తాండా వరకు వయా పెద్ద తాండా దూరం 1.2 కిలోమీటర్ల కొరకు రూ.90 లక్షలు, నర్సంపల్లి జిల్లా పరిషత్ రోడ్డు నుంచి కాస్లాపూర్ వరకు వయా చిన్న తాండా 2.5 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణం కొరకు రూ.2.12 కోట్లు నిధులు మంజూరు చేసి ప్రొసీడింగ్స్‌ను అందజేశారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ మాట్లాడుతూ కేసీఆర్ రాష్ట్ర అభివృద్ధియే లక్ష్యంగా సాగుతున్నారని, పల్లెపల్లెకు రోడ్ల వసతి కల్పిస్తున్నారన్నారు. నూతనంగా ఏర్పడిన రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి దేశానికే ఆదర్శంగా నిలుపుతున్నారన్నారు. నార్సింగి మండలంలోని రోడ్లకు నిధులు మంజూరు చేసినందుకు సీఎం కేసీఆర్‌కు, నిదుల మంజూరుకు కృషి చేసిన ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి, మంత్రి హరీష్ రావులకు కృతజ్ఞతలు తెలిపారు. పెద్ద తాండా ప్రజలు తమ చిర కాల వాంఛ తీరుతున్నందుకు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీతో పాటు ఎంపిపి సబిత రవీందర్, మండల బీ.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు మైలారం బాబు, పెద్ద తాండా సర్పంచ్ చత్రియా నాయక్, జప్తి శీవనూర్ సర్పంచ్ షరీఫ్ షేక్, నర్సంపల్లి గ్రామ పార్టీ అధ్యక్షుడు బాషా నాయక్, సొసైటీ డైరెక్టర్ బీక్యా నాయక్ పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి అండగా ఉంటాం



నవతెలంగాణ-చేగుంట

చేగుంట ఉమ్మడి మండలంలోని నడిమి తండా గ్రామపంచాయతీ పరిధి వెనుక తండాకు చెందిన కేతావత్ కిషన్ నాయక్ మృతి చెందారు. శనివారం జరిగిన అంత్యక్రియల్లో దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. కుమారుడు కిషన్‌ను ఓదార్చారు. అన్ని విధాల అందుబాటులో ఉండి ఆదుకుంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్, ఎస్సీ సెల్ అధ్యక్షులు స్టాలిన్ నర్సింలు, నాయకులు మద్దూరి రాజు, అనిల్, కోడే ల పోచయ్య, కోడే ల మహేందర్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

గద్దర్ సమాధికి నివాళి

నవతెలంగాణ-మద్దూరు: ప్రజా యుద్దనౌక గద్దర్ ఇటీవల మృతి చెందిన విషయం తెలిసిందే. సిద్దిపేట జిల్లా ఫోటోగ్రాఫర్ అసోసి యేషన్ జిల్లా అధ్యక్షుడు దూది శ్రీకాంత్ శనివారం గద్దర్ సమాధి వద్ద నివాళులర్పించారు. అనంతరం ఆయ న కుమారుడు సూర్యంను పరామర్శించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా గాయకుడు ప్రజా యుద్ధనౌక గద్దర్ మృతి చెందడం ఈ దేశానికి తీవ్ర లోటని ఆయన అన్నారు ప్రజలకు ఏ కష్టం వచ్చినా వెన్నంటే ఉండే గద్దర్ మృతి చెందడం పేద ప్రజలకు తీరని లోటని ఆయన అన్నారు గద్దర్ ఆత్మ శాంతి చేకూరాలని ఆయన కోరారు

నాంపల్లికి తరలిన ఉపాధ్యాయ సంఘాలు

నవతెలంగాణ-గజ్వేల్ : హైదరాబాద్ కేంద్రం గా నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో జరుగుతున్న పాత పెన్షన్ సాకార సభకు గజ్వేల్ నుంచి బస్సులు, కార్లలో దాదాపు 220 మంది ఉద్యోగ ఉపాధ్యాయులు శనివారం బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ అన్ని వర్గాల కు సంక్షేమ పథకాలు అమలుచేస్తున్న ముఖ్యమంత్రి కెసిఆర్ ఉద్యోగులకు కూడా పాత పెన్షన్ విధానం పునరుద్ధరణ చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో సీపీఎస్ సాంఘ నేతలు యెల్మ రాజు, షేక్ బిలాల్, నర్సింహ, నరేష్, పిల్లి రాములు, సంగీత, కవిత, సౌజన్య, శ్వేత పాల్గొన్నారు.

తోర్నాల దుర్గమ్మ ఆలయంలో చోరీ

నవతెలంగాణ-మద్దూరు: దూల్మిట్ట మండలంలోని తోర్నాల దుర్గమ్మ ఆలయంలో గుర్తుతెలియని వ్యక్తులు చోరీ చేసినట్లు మద్దూరు ఏఎస్ఐ విజయ్ కుమార్ తెలిపారు. మండలంలోని తోర్నాల గ్రామంలోని దుర్గమ్మ ఆలయంలో గుర్తుతెలియని వ్యక్తులు శుక్రవారం చోరీ జరిగినట్లు దుర్గామాత ఆలయ కమిటీ అధ్యక్షుడు చొప్పరి మల్లేశం ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అమ్మవారి అర తులం బంగారం ముక్కుపుడక 12 తులాల వెండి తొట్టెల రెండు హుండీలోని నగదు చోరీ చేసినట్లు అధ్యక్షుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

మొక్కలు పంపిణీ

నవతెలంగాణ-సిద్దిపేట: ఆకుపచ్చ తెలంగాణలో సిద్దిపేట రాష్ట్రానికే ఆదర్శం గా నిలిపేందుకు సిద్దిపేట పట్టణ ప్రజలందరూ సహక రించాలని మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రాజనర్సు కోరారు. పట్టణ 24వ వార్డులో ఇంటింటికి తిరుగుతూ చెట్లను ఆమె పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం చెట్ల పెంపకం ఎంతో అవసరం అని అన్నారు. చెట్ల పెంపకం, అభివృద్ధి కోసం 10 శాతం గ్రీన్ బడ్జెట్ ను ప్రవేశపెట్టే ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం అని అన్నారు. కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ , ఏ ఈ మహేష్, ఆర్పీ శ్రీలత, అంగన్వాడీ టీచర్ వనిత పాల్గొన్నారు.

గ్రూప్ 2 పరీక్షలను మూడు నెలలు వాయిదా వేయాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రెడ్డమైన అరవింద్
- గ్రూప్ 2 అభ్యర్థుల పైన లాఠీ ఛార్జ్, అరెస్టులు సరైంది కాదు

నవతెలంగాణ -సిద్దిపేట

టీఎస్‌పీఎస్సీ ఈ నెల 29, 30వ తేదిల్లో నిర్వహించే గ్రూప్ 2 పరీక్షలను మూడు నెలలు వాయిదా వేయాలని, గ్రూప్ 2 అభ్యర్థులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రెడ్డ మైన అరవింద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పట్టణ కేంద్రంలో ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 23 వరకు గురుకుల బోర్డు పరీక్షలు, జూనియర్ లెక్చరర్ల పరీక్షలు ఉన్నందున గ్రూప్ -2 పరీక్ష ప్రిపరేషన్‌కు విద్యార్థులకు సమయం సరిపోవడం లేదన్నారు. పరీక్ష సిలబస్ మారడంతో విద్యార్థులు గందరగోళానికి లోనవుతున్నారన్నారు. గ్రూప్ 2 అభ్యర్థుల కోరిక మేరకు పరీక్షలు మూడు నెలలు వాయిదా వేసి, అభ్యర్థులకు న్యాయం చేయాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న అభ్యర్థులపై, విద్యార్థి సంఘ నాయకులపై అక్రమ కేసులు బనాయించడం, లాఠిచార్జ్, అరెస్టులు చేయడం హేయమైన చర్య అన్నారు. తక్షణమే అక్రమ కేసులను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ ఐ నాయకులు భాను, హరీష్, సంతుల, నిహారిక, దివ్య జ్యోతి, పాల్గొన్నారు.



మినీ స్టేడియంలో ఉమ్మడి మెదక్ జిల్లా పురుషుల ఫుట్బాల్ జట్టు ఎంపిక



నవతెలంగాణ-గజ్వేల్

ఉమ్మడి మెదక్ జిల్లా ఫుట్బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారంపట్టణంలోని జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ మినీ స్టేడియంలో పురుషులకు ఉమ్మడి మెదక్ జిల్లా స్థాయి ఫుట్బాల్ క్రీడాకారుల ఎంపికలు నిర్వహించారు. ఈ ఎంపికలకు సిద్దిపేట, గజ్వేల్ మెదక్ సంగారెడ్డి జహీరాబాద్ సదాశివపేట తూప్రాన్‌ల నుంచి సుమారు 75 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారి నుంచి 20 మంది క్రీడాకారులను జిల్లా జట్టుకు ఎంపిక చేశారు. ఎంపికైన వారు 16 నుంచి 19వ తేదీ వరకు వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణంలో నిర్వహించే రాష్ట్రస్థాయి ఫుట్బాల్ పోటీలలో పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ఫుట్బాల్ అధ్యక్ష కార్యదర్శులు నగేష్, గణేష్‌లో కోచ్లు నర్సింలు పాల్గొన్నారు.

విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్



విద్యార్థులు చదువుతోపాటు క్రీడా రంగాలలో రాణించాలని శ్రీ అపోలో ఒకేషనల్ కాలేజ్ ప్రిన్సిపల్ వేముల గణేష్ అన్నారు. శనివారం హుస్నాబాద్ పట్టణంలోని శ్రీ అపోలో ఒకేషనల్ జూనియర్ కళాశాలలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకోని ఆటల పోటీలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ గణేష్ మాట్లాడుతూ విద్యార్థులలో మానసిక ఉల్లాసం, పోటీతత్వం పెంపొందేలా ఉండడానికి ఆటల పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. క్రీడల్లో విద్యార్థుకు గెలుపు, ఓటమిలను సమానంగా స్వీకరించాలని సూచించారు. చదువులో శ్రద్ధ కనబరుస్తూ జీవితంలో ముందుకు వెళ్లాలని అన్నారు. విద్యార్థిని విద్యార్థులకు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, రన్నింగ్, క్యారమ్, చెస్ లతో పాటు వివిధ రకాల ఆటలను ఆడేలా ప్రోత్సహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం మమత, ప్రవీణ్, రాజేంద్ర ప్రసాద్, సుజాత, అఖిల, అధ్యాపకేతర బందం శేఖర్. అరుణ తదితరులు పాల్గొన్నారు.

వికలాంగులకు ఉచిత విద్యుత్, ప్రయాణ సౌకర్యం కల్పించాలి



నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్

వికలాంగులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలని ఉచిత విద్యుత్, ప్రయాణ సౌకర్యం కల్పించాలని ఎన్‌పిఆర్‌డి జిల్లా గౌరవ అధ్యక్షులు భాస్కర్ అన్నారు. శనివారం సిద్దిపేటలో వికలాంగుల జిల్లా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అనేకరకాల వైకల్యాలుంతో ఎంతో మంది వికలాంగులు ఉన్నారని వీరిలో కేవలం ఐదు శాతం మందికి మాత్రమే పింఛన్లు వస్తున్నాయన్నారు. వికలాంగుల జనాభా అనుగుణంగా పథకాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ర్యాంపులు నిర్మించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. సమావేశంలో వికలాంగుల సంఘం జిల్లా నాయకులు వెంకటేశ్వర్లు, సాజిద్, జిల్లా నాయకులు బాలరాజు, కనకవ్వ , రమేష్, యాదయ్య, పోచవ్వ, తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ నిరుపేదలకు వరం

నవతెలంగాణ-దుబ్బాక రూరల్



నిరుపేద కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ చెక్కులతో ఎంతో మేలు చేకూరుతుందని పెద్దగుండవెల్లి గ్రామ సర్పంచ్ (సర్పంచుల ఫోరమ్ అధ్యక్షుడు) సద్ది రాజిరెడ్డి అన్నారు. ఎంపీ ఆదేశానుసారం శనివారం దుబ్బాక మండల పరిధిలోని పెద్దగుండవెల్లి గ్రామానికి చెందిన పంజా రామచంద్రంకు రూ. 12 వేలు, గుండెల మల్లేశంకు రూ. 8 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు మల్లు గారి ప్రేమ్, దుబ్బాక మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిన్ని సంజీవరెడ్డితో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు పేద ప్రజలకు అందుతున్నాయన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడు నవీన్ తదితరులు పాల్గొన్నారు.

గీతా కార్పొరేషన్ చైర్మన్‌ని కలసిన దుబ్బాక నాయకులు.



నవతెలంగాణ-తొగుట

గౌడ్‌ల సమస్యల గురించి గీతా కార్పొరేషన్ ముందుంటుందని పల్లె రవి కుమార్ గౌడ్ అన్నారు. శనివారం దుబ్బాక నియోజకవర్గ గౌడ నాయకులు తెలంగాణ గీతా కార్పొరేషన్ చైర్మన్ పల్లె రవి కుమార్ గౌడ్ హైదరాబాద్‌లో మర్యాద పూర్వకంగా కలసి అభినందనలు తెలిపారు. అలాగే గౌడ్ హాస్టల్ చైర్మెన్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన మోతె చక్రవర్తి గౌడ్‌ని కలసి అభినందించారు. ఈ సందర్భంగా రవి కుమార్ గౌడ్ మాట్లాడుతూ గౌడ్‌ల సమస్యల గురించి గీతా కార్పొరేషన్ ముందుంటుందన్నారు. పేద గౌడ్ విద్యార్థులకు గౌడ్ హాస్టల్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, ఈ అవకాశాన్ని పేదింటి గౌడ్ బిడ్డలు ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాగుల కిరణ్ కుమార్ గౌడ్, పల్లె వంశీ కృష్ణ గౌడ్, పాపని సురేష్ గౌడ్, దూలం భైరా గౌడ్, పాపని వినయ్ గౌడ్, ప్రీతం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షునికి సన్మానం

నవతెలంగాణ-చేర్యాల



ఇటీవల ఎన్నికైన చేర్యాల ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు ఉడుముల భాస్కర్ రెడ్డితోపాటు కార్యదర్శి బద్దిపడిగ నర్సింహారెడ్డి, కోశాధికారి జిన్నారం రమేష్‌లను చేర్యాల పట్టణ కేంద్రంలో శనివారం చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పుర్మ వెంకట్ రెడ్డి,రైతు బంధు జిల్లా కమిటీ సభ్యులు అంకుగారి శ్రీధర్ రెడ్డి, రెడ్డి సంఘం నాయకులు బొల్లు ఎల్లారెడ్డి, ఎం.చంద్రారెడ్డి, బి.శ్రీనివాస్ రెడ్డి, కొండల్ రెడ్డి,జి.రాజ లింగారెడ్డి, కె.మహేందర్ రెడ్డి, గూడ రాజిరెడ్డి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.

ముదిరాజ్ మహా సభల నూతన కమిటీ ఎంపీ శభాకాంక్షలు



నవతెలంగాణ-తొగుట

ముదిరాజ్ మహా సభల జిల్లా నూతన కమిటీకి ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీ తన క్యాంపు కార్యాలయంలో శనివారం నూతన కమిటీని సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముదిరాజ్‌ల సంక్షేమానికి పెద్ద పీట వేశారని పేర్కొన్నారు. నూతన కమిటీ సభ్యులు జాతిని ఐక్యం చేస్తూ అభ్యున్నతి కోసం కృషి చేయాలని సూచించారు

ఆరోగ్య తెలంగాణనే ప్రభుత్వ లక్ష్యం



నవతెలంగాణ-నంగునూరు

అనారోగ్యానికి గురికాకుండా ప్రజలంతా ఆరోగ్యంగా ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా పరిషత్ చైర్మన్ వేలేటి రోజాశర్మ తెలిపారు. శనివారం నంగునూరు మండలం రాజగోపాల్ పేట,పాలమాకుల గ్రామాల్లో ఋతుప్రేమపై మహిళలకు అవగాహన కల్పించారు. ఆయా గ్రామాల సర్పంచ్లు, ఎంపీటీసీలు అధ్యక్షత వహించారు. పర్యావరణ సంఘ సేవకురాలు, డాక్టర్ శాంతితో కలిసి వారు మాట్లాడుతూ రుతుప్రేమతో మహిళలకు డబ్బు ఆదా, ఆరోగ్య రక్షణ దోహద పడుతుందన్నారు. మహిళలు, యువతుల వ్యక్తిగత పరిశుభ్ర పరమైన, హానికర వ్యర్థాలు వెలువడని పరిసరాల అవగాహన సదస్సు, ఋతుస్రావ కప్పులు, బట్ట ప్యాడ్స్ ఉచిత పంపిణీ అందజేయడం జరుగుతుందన్నారు. అభివృద్ధి చెందిన అమెరికా, యూరప్ దేశాల్లో ఈ మెన్స్ట్రువల్ కప్పులు వాడుతున్నారన్నారు. ప్రతీ మంగళవారం ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని అవగాహన కల్పించారు. ఇంటి ఆవరణలో నీరు నిల్వ లేకుండా చూడాలని, నిల్వ ఉన్న నీటిలో దోమ లార్వా ఉంటాయని, దీంతో డెంగీ వచ్చే ప్రమాదం పొంచి ఉన్నదని, ప్రతీ ఇళ్లు శుభ్రంగా నిలిపినట్లే, గ్రామాన్ని శుభ్రంగా నిలపాలని ప్రజలను కోరారు. బెంగుళూరు నుంచి ఇక్కడికి వచ్చి మీ ఆరోగ్యం కోసం కృషి చేస్తున్న డాక్టర్ శాంతి సేవలు అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ తడిసిన ఉమా, డీపీఓ దేవికి దేవి, మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, రాష్ట్ర ఆయిల్ ఫామ్ సొసైటీ ఉపాధ్యక్షులు ఎడ్ల సోమిరెడ్డి, సొసైటీ చైర్మన్ కోల రమేష్ గౌడ్,బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఆనగోని లింగం గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాగుల సారయ్య,ఇంచార్జి ఎంపీడీవో వేణుగోపాల్,ఐకేపీ ఏపీఎం అంజనేయులు,పంచాయతీ కార్యదర్శులు, వెలుగు సీసీలు, సీఏలు,అంగన్వాడీ టీచర్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు,వైద్య సిబ్బంది, ఉప సర్పంచ్లు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ నూతన గ్రామ కమిటీ ఏకగ్రీవంగా ఎంపిక



నవతెలంగాణ-తొగుట

తుక్కాపూర్ కాంగ్రెస్ పార్టీ నూతన గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎంపిక చేశామని మండల అధ్యక్షుడు అక్కం స్వామి అన్నారు. శనివారం మండలంలోని తుక్కాపూర్ గ్రామంలో నూతన గ్రామ కమిటీ ఎంపిక చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ నూతన గ్రామ కమిటీ ఎంపిక చేశామన్నారు. గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా బర్రెం కల స్వామి ముదిరాజ్, ఉపాధ్యక్షులు ఎస్కే జహంగీర్, ప్రధాన కార్యదర్శిగా మాష్టి యాదగిరి, యెస్సి సెల్ అధ్యక్షుడిగా లింగాల వెంకట్,కిసాన్ సేల్ అధ్యక్షుడు చిక్కుడు గోపాల్, కిసాన్ సెల్ ఉపాధ్యక్షుడిగా కంచం స్వామి,సోషల్ మీడియా లింగాల మహేష్,యూత్ అధ్యక్షులుగా బర్రెంకల నాగరాజు ముదిరాజ్, ఉపాధ్యక్షుడిగా బోయిని స్వామి,బూత్ కమిటీ ఏజెంట్‌గా దూలం నర్సింలు గౌడ్, ప్రధాన కార్యదర్శిగా దూలం లచ్చా గౌడ్‌లకు నియామక పత్రాన్ని అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గాంధారి నరేందర్ రెడ్డి, నిరంజన్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి ఉప్పలయ్య,యెస్సి సెల్ అధ్యక్షుడు కృష్ణ,గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అక్రమ అరెస్టుకు నిరసనగా రాస్తారోకో



నవ తెలంగాణ-సిద్దిపేట

బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అక్రమ అరెస్టుకు నిరసనగా రాస్తారోక్ నిర్వహించినట్లు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లింగంపల్లి యాదగిరి, జిల్లా కోశాధికారి రోమాల బాబు తెలిపారు. సిద్దిపేట నియోజకవర్గ ఇంచార్జ్ బక్రీ చెప్యాలా అశోక్ ఆధ్వర్యంలో అంబేద్కర్ సర్కిల్ వద్ద రాస్తారోక్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర కోసం 1250 మంది విద్యార్థుల బలిదానాల మీద ఏర్పడ్డ తెలంగాణలో రాచరిక వ్యవస్థ కొనసాగుతుందని , నీళ్లు, నిధులు, నియమకాల కోసం ఏర్పడ్డ తెలంగాణలో కల్వకుంట్ల కుటుంబం విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతుందని అన్నారు. గ్రూప్ వన్ పరీక్షలు లీకేజీ, ఏ పరీక్షలోనైనా లీకేజీ చేసి లక్షల కోట్ల రూపాయలు కల్వకుంట్ల కుటుంబం దోసుకుంటుందని అన్నారు. ఒకేసారి 20 పరీక్షలు ఇస్తే ఏ విధంగా విద్యార్థులు ఎగ్జామ్ కు ప్రిపేర్ అయి రాస్తారని, రాష్ట్రంలో ఉన్న విద్యార్థులకు న్యాయం జరిగే వరకూ బహుజన్ సమాజ్ పార్టీ అండగా ఉంటాదని. తెలిపారు. గ్రూప్‌టు పరీక్షలు మూడు నెలల పాటు వాయిదా వేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు పుల్లూరు ఉమేష్, నాయకులు పంగబాబు, బాను, మహేష్, హరి కిరణ్, శంకర్, ప్రభాకర్ పాల్గొన్నారు.

పల్లెల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

ఎమ్మెల్సీ డా.వంటేరు యాదవ రెడ్డి



నవతెలంగాణ-మర్కుక్

పల్లెల అభివృద్ధే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్సీ డా.వంటేరు యాదవ రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని గంగాపూర్ గ్రామానికి హైమాక్స్ లైట్ల ఏర్పాటు చేయాలని గ్రామస్తులు ఇన్స్ట్రుమెంట్ పత్రాన్ని ఆయనకు అందజేశారు. నూతన గ్రామపంచాయతీ ఏర్పడి ఐదు సంవత్సరాలు కావస్తున్న ఇప్పటివరకు రేషన్ షాపు ఏర్పాటు చేయలేదని,దీంతో మూడు కిలోమీటర్ల దూరం మర్కుక్ వెళ్లి రేషన్ తీసుకురావాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని వృద్దులు చాలా ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్సీ దృష్టికి తీసుకువచ్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఆర్డీవో తో మాట్లాడి, రేషన్ షాపులు లేని గ్రామాల పేర్లను తనకు అందజేయాలని సూచించారు. వెంటనే గ్రామంలో హైమాస్ లైట్లు, రేషన్ షాపును ఏర్పాటు చేసే విధంగా కృషి చేస్తానని గ్రామస్థులకు హామీ నిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు బాలరాజు, పాండు సింగ్, నర్సింలు, దుర్గన్ సింగ్, విజయ్ సింగ్, తదితరులున్నారు.

కార్యకర్తలే పార్టీకి పట్టుకొమ్మలు



నవతెలంగాణ-మర్కుక్

కార్యకర్తలే పార్టీకి పట్టుకొమ్మలని యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షు రాలు తూంకూంట ఆంక్షారెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని దామరకుంట గ్రామంలో, కాంగ్రెస్ పార్టీ మర్కుక్ మండలాధ్యక్షులు తాండ కనకయ్య గౌడ్ ఆధ్వర్యంలో గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.గ్రామాధ్యక్షులు గా పత్తి నర్సింలు, ఉపాధ్యక్షులు గా బక్కల ప్రభు,ప్రధాన కార్యదర్శిగా రాజబోయిన ఐలేని,సంయుక్త కార్యదర్శిగా పత్తి ఆంజనేయులు,గ్రామ యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా బి. శ్యామ్, గ్రామ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులుగా ఆనంద్, కార్యదర్శి విజయ్, గ్రామ బీసీ సెల్ అధ్యక్షులుగా వణం ఆంజనేయులు, ఎస్సీ సెల్ అద్యక్షులు గా లింగ ప్రసాద్, కార్యదర్శులు నక్క రమేష్, పత్తి శంకర్, పరమేష్ చారి, నరేష్ ,తదితరులను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి పూర్వవైభవాన్ని తీసుకోస్తామని తెలియజేశారు. గ్రామాలలో గ్రామ కమిటీలను పున:నిర్మాణం చేపడుతున్నా మన్నారు.రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

భేల్ ఎన్నికల్లో ఏఐటీయూసీ విజయం

- ఓరా ఓరీగా భేల్ కార్మిక సంఘం ఎన్నికలు
- అత్యధిక ఓటింగ్ నమోదు



నవతెలంగాణ-రామచంద్రాపురం

భేల్ పరిశ్రమ అధికార కార్మిక సంఘం ఎన్నికలు శనివారం నువ్వా నేనా అన్న రీతిలో హోరాహోరీగా సాగాయి. ఏఐటీయూసీ కార్మిక సంఘం ఐఎన్టీయూసీపై రెండు ఓట్ల తేడాతో గెలుపొందింది. ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 4.30 గంటల వరకు అధికారులు పోలింగ్ నిర్వహించారు. కార్మిక సంఘం నాయకులు ఓటింగ్ శాతం పెంచేందుకు వీలైనన్ని మార్గాల ద్వారా కార్మికులను ఓట్లు వేసేందుకు ప్రయత్నించారు. అధికారులు ఓటింగ్‌కు అన్ని ఏర్పాట్లను సక్రమంగా నిర్వహించడంతో ఎక్కడా పొరపాట్లు లేకుండా ఎక్కువ శాతం ఓటింగ్ నమోదైంది. పది రోజులుగా జరుగుతున్న ఎన్నికల కోలాహలం శనివారం పోలింగ్‌తో ముగిసింది. మొత్తం 1364 ఓట్లు ఉండగా 1355 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. 9 మంది కార్మికులు ఓట్లు వేయలేదు. ఏఐటీయూసీకి 561, ఐఎన్టియుసికి 559, హెచ్ఎంఎస్‌కు 74, బికే ఎస్‌కు 86, అభ్యుదయ యూనియన్‌కు 39, సిఐటియుకు 20, ఏఐటియుసి గంటకు 12 ఓట్లు దక్కాయి. చెల్లని ఓట్లు 4 నమోదయ్యాయి. ఎన్నికల ఫలితాలు వెలువడిన వెంటనే ఏఐటీయూసీ నాయకులు, కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు.

దేశంలోనే మొదటి సంఘం ఏఐఎస్ఎఫ్

- ఏఐఎస్ఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి చిట్యాల శేఖర్



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం దేశంలో మొట్టమొదటగా విద్యార్థుల హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్న సంఘం ఏఐఎస్ఎఫ్ సంఘం అని జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి చిట్యాల శేఖర్ అన్నారు. శనివారం హుస్నాబాద్‌లో ఏఐఎస్ఎఫ్ 88 వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా శేఖర్ మాట్లాడుతూ బ్రిటిష్ ముష్కరుల పాలన నుంచి విముక్తి కోసం, దేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడమే లక్ష్యంగా 1936 ఆగస్టు 12 న ఉత్తరప్రదేశ్‌లోని లక్నోలోని బెనారస్ విశ్వవిద్యాలయంలో ఏఐఎస్ఎఫ్ ఆవిర్భవించిందన్నారు. స్వాతంత్ర్య సంగ్రామంలో సుమారు నాలుగువేల మంది ఏఐఎస్ఎఫ్ నాయకులు అమరులయ్యారని గుర్తు చేశారు. స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత దేశంలోని పేద, బడుగు, బలహీన వర్గాలకు ఉన్నత విద్య అందాలని గత 88 సంవత్సరాలుగా చదువు-పోరాడు అనే నినాదంతో ముందుకు వెళుతున్నామన్నారు. శాంతి, అభ్యుదయం ,శాస్త్రయ విద్యావిధానం లక్ష్యాలుగా నిరంతరం పోరాటాలు నిర్వహిస్తున్న ఏకైక విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అని అన్నారు. నాటి స్వతంత్ర పోరాటం నుండి నేటి మలిదశ తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించిన సంఘం ఏఐఎస్ఎఫ్ అని అన్నారు. దేశంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యార్థి వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నాయని విద్యను పూర్తిగా కార్పొరేట్ శక్తులకు అప్పనంగా కట్టబెట్టే ప్రయత్నం కేంద్ర ప్రభుత్వం చేస్తుందని విమర్శించారు. కార్పొరేట్ వ్యవస్థకు వ్యతిరేకంగా ప్రభుత్వ విద్య పరిరక్షణ కోసం ఏఐఎస్ఎఫ్‌గా నిరంతరం పోరాటం చేస్తామన్నారు.. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు మహేష్, చందు ,శ్రీను,రమణ,స్వప్న,శైలజ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నూతన బీటీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు



నవతెలంగాణ -గజ్వేల్

గజ్వేల్ మండలం దిలాల్పూర్ నుంచి మంతూరు వరకు 4కిలోమీటర్ల నూతన బిటి రోడ్ నిర్మాణానికి పంచాయితీరాజ్ శాఖ నుంచి రూ.3.20 కోట్ల నిధులు మంజూరీ చేసినట్లు దిలాల్పూర్ సర్పంచ్ వెంకన్నగారి దివ్య దయాకర్ రెడ్డి తెలిపారు. నూతన రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ సీఎం కేసిఆర్ చిత్రపటానికి శనివారం పాలాభిషేకం చేశారు. నూతన బిటి రోడ్డు నిర్మానంతో రెండు గ్రామాల రైతులకు ప్రయోజనం చేకూరుతుందన్నారు.గ్రామాల్లో మౌళిక సదుపాయాల కల్పన కోసం రాష్ట్ర ప్రభుత్వం కోట్ల రూపాయలను వెచ్చిస్తుందన్నారు.గజ్వేల్ నియోజక వర్గంలో కూడా ముఖ్యమంత్రి ప్రతి గ్రామానికి అన్ని వైపులా బిటి రోడ్డు కనెక్టివిటీ కల్పించే ప్రయత్నం చేసిందన్నారు. గ్రామలకు నలువైపులా రహదారుల నిర్మాణంతో వ్యవసాయ భూముల విలువ కూడా పెరిగిందన్నారు. ఈ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరీ చేసిన సీఎం కేసిఆర్ సహకరించిన ఆర్థిక, ఆరోగ్య శాఖా మంత్రి తన్నీరు హరీష్ రావుకు ధిలాల్పూర్, మాంతూర్ గ్రామాల ప్రజలు రుణపడి ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో వెంకన్నగారి అమృత రెడ్డి, సింగిరెడ్డి తిరుపతి రెడ్డి,నర్రా లక్ష్మారెడ్డి,చిన్న రాంరెడ్డి, వెంకన్నగారి లచ్చిరెడ్డి, కుర్మ బిక్షపతి, కృష్ణ రెడ్డి, బాలా గౌడ్, బండ రాజు తదితరులు పాల్గొన్నారు.

అధ్యాత్మిక కార్యక్రమాలతో మానసిక ప్రశాంతత



నవతెలంగాణ-మర్కుక్

అధ్యాత్మిక కార్యక్రమాలతో మానసిక ప్రశాంతత చేకూరుతుందని పురోహితులు అప్పాల మాధవశర్మ అన్నారు. శనివారం మండల కేంద్రమైన మర్కుక్ గోదా రంగనాయక స్వామి దేవాలయంలో శ్రీ రుక్మిణి పాండురంగ ఆశ్రమం వారి ఆధ్వర్యంలో శతకోటి హరే రామ నామ జప యజ్ఞం అత్యంత భక్తిశ్రద్దలతో ఉదయం నుండి సాయంత్రం వరకు అత్యంత వైభవంగా హరే రామ నామ జప యజ్ఞం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మర్కుక్ సర్పంచ్ భాస్కర్, మర్కుక్ మండల రైతు బంధు సమితి అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి,బీఆర్ఎస్ మండలాధ్యక్షులు మర్కుక్ కరుణాకర్ రెడ్డి,ఆత్మ కమిటి డైరెక్టర్ యావగారి సంతోష్ రెడ్డి, ఆర్యవైశ్య సంఘం నాయకులు గుండా శ్రీనివాస్ గుప్తా, శేఖర్ గుప్తా,మాజీ ఎంపీటీసి రాంరెడ్డి, రమేష్,శంకర్, నాయకులు మోహన్ రెడ్డి,సుధాకర్ రెడ్డి,బాపురెడ్డి,మొర్సు కరుణాకర్ రెడ్డి, కోఅప్షన్ సభ్యులు సుర్వీ బాలనర్సయ్య,ఎల్లం, మహిళలు చిన్నారులు వృద్ధులు ,తదితరులున్నారు.

రాజిరెడ్డి కుటుంబానికి సోలిపేట పరామర్శ



నవతెలంగాణ దుబ్బాక రూరల్

ఇటీవల దుబ్బాక మండల పరిధిలోని గోసాన్ పల్లి గ్రామానికి చెందిన అక్క రాజిరెడ్డి అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకుని శనివారం వారి కుటుంబాన్ని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సోలిపేట సతీష్‌రెడ్డి కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజి రెడ్డి మరణం ఆ కుటుంబానికి తీరని లోటని, వారి కుటుంబానికి తాము అండగా ఉంటామని తెలిపారు.కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మి తిరుపతి రెడ్డి , ఎంపీటీసీ లక్ష్మి నారగౌడ్,రైతు సమన్వయ సమితి కో ఆర్డినేటర్ నర్సింలు, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు హరిబాబు, సోషల్ మీడియా అధ్యక్షులు కొమ్ము బాలరాజు, బీఆర్ఎస్వీ అధ్యక్షులు ఎండి కదార్, ఉప అధ్యక్షులు సలంద్రి మహేష్, నాయకులు మాడుగుల నర్సింలు,పాకనాటి రాజు,క్రాంతి కుమార్ రెడ్డి,అంబటి రఘువరన్ గౌడ్,కొమ్ము స్వామి ,అక్క యాదవ రెడ్డి తదితరులు ఉన్నారు.